## రిపోర్టర్లు కావలెను

పత్రికా రంగంలోకి అడుగుపెట్టి 12 వసంతాల పూర్తి చేసుకుని ప్రింటింగ్ కాబోతున్న మన శ్రీ చక్ర పేపర్ నందు **కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు** జిల్లా నందు **జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు డివిజనల్ రిపోర్టర్లు మండల** రిపోర్టర్లు కావలెను.

స్టేట్ బ్యూరో : 9963361675



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 268 | కర్నూలు | ఆదివారం, 11 ఫిబ్రవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



## రిపోర్టర్లు కావలెను

రాష్ట్రవ్యాప్తంగా ప్రింటింగ్ రంగంలోకి అడుగుపెట్టిన మన శ్రీ చక్ర పేపర్ ఇప్పుడు మన **గుంటూరు విజయవాడ మరియు వెస్ట్ గోదావరి** జిల్లాల నందు **బ్యూరో ఇన్ చార్జీలు స్టాఫ్ రిపోర్టర్లు** మరియు మండల రిపోర్టర్ కావలెను

స్టేట్ బ్యూరో : 9963361675


# ఐదేళ్లలో దేశంలో అనేక రంగాల్లో అభివృద్ధి

- ఆర్టికల్ 370 తొలగింపుతో పూర్తి రాజ్యాంగం ఆవిష్కృతం
- రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ లక్ష్యంగా ఐదేళ్ల పాలన
- పార్లమెంట్‌లో చివరి రోజు ప్రధాని మోడీ ప్రసంగం



ఈ ఐదేళ్ల కాలంలో దేశంలో ఎన్నో రంగాల్లో అభివృద్ధి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ సమావేశాల చివరిరోజు సందర్భంగా లోక్‌సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆర్టికల్ 370ను తొలగించడం ద్వారా రాజ్యాంగం పూర్తిగా ఆవిష్కృతమైందని ప్రధాని మోదీ అన్నారు. తద్వారా జమ్మూ కశ్మీర్ ప్రజలకు సామాజిక న్యాయం అందించగలుగుతున్నామని అన్నారు. జీ-20కి అధ్యక్షత వహించే అవకాశం భారత్‌కు దక్కిందని, వ్యవస్థలు మారినా దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి ఎప్పుడూ మారదని చెప్పారు. కరోనా సమయం లో కూడా దేశ కార్యక్రమాలు ఆగిపోనివ్వలేదని దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించారని కొనియాడారు. ఆ సమయంలో ఎంపీలు సైతం తమ నిధులను వదులుకున్నారని పేర్కొన్నారు. అందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. - శ్రీచక్ర, న్యూఢిల్లీ

## రామమందిర నిర్మాణం ప్రతి ఒక్కరి ఆకాంక్ష

- ప్రతి తరుణంలోనూ పోరాడుతూనే ఉన్నాం
- సుప్రీం తీర్పు..అయోధ్య నిర్మాణంలో కల సాకారం
- జనవరి 22 వేల సంవత్సారాల పాటు చరిత్రలో నిలుస్తుంది
- రాముడు లేని దేశాన్ని ఊహించుకోలేము
- పార్లమెంట్‌లో అయోధ్యపై చర్చలో అమిత్ షా

2





## పోరాడాల్సిందిపోయి వంగివంగి దండాలా

- బీజేపీ మోసం చేస్తుంటే గాడిదలు కాస్తున్నారా
- అధికార వైసీపీ తీరుపై షర్మిల ఘాటు విమర్శలు
- వైఎస్సానర్ పాలన అయితే జలయజ్ఞం ఎందుకుచేయరని నిలదీత

2

## ఏపీ సెట్-2024 నోటిఫికేషన్ విడుదల

- 14 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు
- మార్చి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ
- ఏప్రిల్ 28న పరీక్ష నిర్వహణ



**అమరావతి ఫిబ్రవరి10(శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీ సెట్)-2024 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ ఏడాది కూడా ఆంధ్రా యూనివర్సిటీ సెట్ పరీక్షను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్ పోస్టులకు అర్హత సాధించేందుకు ప్రతీయేట రాష్ట్ర ప్రభుత్వం ఏపీ సెట్ నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ పరీక్ష నిర్వహణ బాధ్యతలు ఆంధ్రా యూనివర్సిటీ చూస్తోంది. జనరల్ స్టడీస్‌తోపాటు 30 సబ్జెక్టుల్లో ఏపీ సెట్ పరీక్ష నిర్వహిస్తారు. సంబంధిత సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీలో ఉత్తీర్ణత పొందిన వారు ఈ పరీక్ష రాసేందుకు అర్హులు. గరిష్ఠ వయోపరిమితి అంటూ ఏమీ ఉండదు. పేపర్ 1 పరీక్ష జనరల్ పేపర్‌కి ఉంటుంది. టీచింగ్ అండ్ రిసెర్చ్ ఆప్టిట్యూడ్ అంశాల నుంచి ఈ పేపర్‌లో ప్రశ్నలు అడుగుతారు. పేపర్ 2 పరీక్ష సంబంధిత స్పెషలైజేషన్‌లో ఉంటుంది. ఆంత్రోపాలజీ, హిస్టరీ, కెమికల్ సైన్సెస్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్, ఎకనామిక్స్, ఎడ్యుకేషన్, ఇంగ్లిష్, ఎర్త్- అట్మాస్ఫియరిక్- ఓషన్ అండ్ ప్లానెటరీ సైన్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, జాగ్రఫీ, హిందీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్, లా, లైఫ్ సైన్సెస్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, మేనేజ్‌మెంట్, మ్యాథమెటికల్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సంస్కృతం, సోషియాలజీ, సోషల్ వర్క్, తెలుగు, ఉర్దూ, విజువల్ ఆర్ట్స్.. ఇలా మొత్తం 30 సబ్జెక్టులకు పరీక్ష ఉంటుంది. పరీక్షకు రెండు పేపర్లు ఉంటాయి.

## ఏపీలో పొత్తులపై ఇప్పుడేమీ మాట్లాడలేం

- త్వరలోనే నిర్ణయం ఉంటుంది
- కూటమిలో ఎక్కువ మంది ఉండాలనుకుంటున్నాం: అమిత్ షా

2

## టీఎస్ ఎడ్‌సెట్ షెడ్యూల్ విడుదల

- మార్చి 6 నుంచి దరఖాస్తులు

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని బీఎడ్ కాలేజీల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే టీఎస్ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన షెడ్యూల్ విడుదలైంది. మార్చి 4వ తేదీన టీఎస్ ఎడ్‌సెట్-2024 నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు ఎడ్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ టీ మృణాళిని వెల్లడించారు. మార్చి 6వ తేదీ నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరించనున్నారు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా మే 6వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించొచ్చు. ఆలస్య రుసుంతో మే 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 23న కంప్యూటర్ బేస్డ్ విధానంలో రాతపరీక్ష నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు విడతల్లో రాతపరీక్ష నిర్వహించనున్నారు.

## ఇండియా కూటమికి కేజ్రీవాల్ షాక్

- పంజాబ్‌లో తమది ఒంటరి పోరాటమని స్పష్టీకరణ
- అన్ని సీట్లకు పోటీ చేస్తామని వెల్లడి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(శ్రీచక్ర) :**

2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా.. ఏర్పడ్డ విపక్ష కూటమి 'ఇండియా' క్రమంగా బలహీన పడుతోంది. ఈ కూటమిని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన బిహార్ సీఎం నితీశ్ కుమార్.. ఉన్నట్లుండి ఈ కూటమి నుంచి వైదొలిగారు. అటు.. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం ఎన్నికల్లో ఒంటరిగానే పోటీలకు వెళ్లాలని నిర్ణయించారు. ఇప్పుడు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సైతం అలాంటి సంచలన నిర్ణయమే తీసుకుని.. కూటమికి దిమ్మతిరిగే షాకిచ్చారు. పంజాబ్‌లోని మొత్తం 13 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను తమ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటిస్తుందని కేజ్రీవాల్ తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని ఈ ప్రకటనతో క్లారిటీ ఇచ్చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పంజాబ్‌లోని మొత్తం 13 స్థానాలు, చండీగఢ్‌లోని 1 స్థానంలో ఆప్ పోటీ చేస్తుందని చెప్పారు. కేజ్రీవాల్ చేసిన తాజా ప్రకటన మరింత గందరగోళాన్ని పెంచింది. ఈ దెబ్బతో ఇండియా కూటమి మరింత బలహీనతంగా తయారవుతుందని చెప్పుకోవడంలో సందేహం లేదు. అటు.. ఉత్తరప్రదేశ్ లో కూడా పరిస్థితి ఏంటనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. ఈ రాష్ట్రంలో ఇక్కడ సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ మధ్య ఒప్పందం అయితే కుదిరింది. కానీ.. ఇండియా కూటమిలో భాగస్వామ్యం అయిన జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌దళ్.. ఎన్డీఏతో చేతులు కలపనున్నట్టు బలమైన ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. జయంత్ చౌదరి తాత, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రదానం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి ఈ ప్రచారం ఊపందుకుంది. అదే జరిగితే మాత్రం.. ఆ రాష్ట్రంలో ఇండియా కూటమికి పెద్ద దెబ్బ తగిలినట్టే.




## శ్రీచక్ర కావలెను శ్రీచక్ర

శ్రీచక్ర తెలుగు దినపత్రిక నందు విజయవాడ ఆఫీస్‌లో పనిచేసేందుకు..

అకౌంటెంట్ జీతం : రూ. 12000-15000,

అర్హత : డిగ్రీ బీకాం, మార్కెటింగ్ అడ్వర్టైజ్మెంట్ మేనేజర్లు :

రూ.12000-20000 అర్హత : డిగ్రీ మరియు ఎంబీఏ

(అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును)

స్టేట్ బ్యూరో 9963361675

# ఐదేళ్లలో దేశంలో అనేక రంగాల్లో అభివృద్ధి

- ఆర్టికల్ 370 తొలగింపుతో పూర్తి రాజ్యాంగం ఆవిష్కృతం
- రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ లక్ష్యంగా ఐదేళ్ల పాలన
- పార్లమెంట్‌లో చివరి రోజు ప్రధాని మోదీ ప్రసంగం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి10(శ్రీచక్ర) :**

ఈ ఐదేళ్ల కాలంలో దేశంలో ఎన్నో రంగాల్లో అభివృద్ధి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ సమావేశాల చివరిరోజు సందర్భంగా లోక్‌సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆర్టికల్ 370ను తొలగించడం ద్వారా రాజ్యాంగం పూర్తిగా ఆవిష్కృతమైందని ప్రధాని మోదీ అన్నారు. తద్వారా జమ్మూ కశ్మీర్ ప్రజలకు సామాజిక న్యాయం అందించగలుగుతున్నామని అన్నారు. జీ-20కి అధ్యక్షత వహించే అవకాశం భారత్‌కు దక్కిందని, వ్యవస్థలు మారినా దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి ఎప్పుడూ మారదని చెప్పారు. కరోనా సమయం లో కూడా దేశ కార్యక్రమాలు ఆగిపోనివ్వలేదని దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించారని కొనియాడారు. ఆ సమయంలో ఎంపీలు సైతం తమ నిధులను వదులుకున్నారని పేర్కొన్నారు. అందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దేశానికి మరోసారి తీర్మానాలను జాతి పాదాల చెంత అంకితం చేసే అవకాశం వచ్చింది. ఈ ఐదేళ్లు దేశంలో జరిగిన సంస్కరణలు, పనితీరు, పరివర్తనలతో కొత్త నమ్మకం పెరుగుతోంది.'ఈ ఐదేళ్లు దేశంలో రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ సంబంధించినవి. సంస్కరణలు, పనితీరు కారణంగా జరిగిన పరివర్తనను మనం చూడగలుగుతున్నాం. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లు రిజర్వ్ చేసే చట్టాన్ని 17వ లోక్‌సభ హయాంలో ఆమోదించాం. కొత్త పార్లమెంట్ లో ఆమోదించిన తొలి బిల్లు కూడా ఇదే. సభ తీసుకున్న అత్యంత ముఖ్యమైన నిర్ణయాల్లో ఇది ఒకటి. మహిళలకు వారి హక్కులను కల్పించాలనేదే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని నరేంద్ర మోదీ అన్నారు. మూడో దఫా ప్రభుత్వంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. తమ పాలనలో దేశ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ప్రధాని మోదీ అన్నారు. గత ఐదేళ్లలో అద్భుతమైన మార్పులు ఆవిష్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. దేశాన్ని తామెప్పుడూ వెనకడుగు వేయనివ్వలేదన్నారు. 'ఎన్నో ఏళ్ల కల అయిన కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. కరోనా లాంటి విపత్కర పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. జీ20 సమావేశాన్ని నిర్వహించడం వల్ల భారత్ ప్రతిష్ట పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మార్పు కనిపిస్తోంది. పేపర్‌లెస్ పార్లమెంట్, డిజిటలైజేషన్ సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. గత పదేళ్లలో దేశంలో ఉత్పాదకత పెరిగింది. ఈ టర్ములో పార్లమెంట్ సమావేశాల్లో చేసిన అనేక సంస్కరణలు గేమ్ చేంజర్లుగా మారాయి. ఉగ్రవాద నిర్మూలనకు తీసుకున్న చర్యల వల్ల కాశ్మీర్‌లో శాంతి పెరిగింది' అని మోదీ తెలిపారు. బీజేపీ పాలనలో అద్భుత ప్రగతి, దేశ ప్రజల ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు ప్రధాని మోదీ.ఐదేళ్లలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఐదేళ్లలో దేశంలో ఉత్పాదకత భారీగా పెరిగిందని చెప్పారు. కరోనా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొని దేశ ప్రజలను కాపాడామన్నారు. కరోనా సమయంలో ఎంపీలు తమ జీతాను ప్రజలకిచ్చి వారిలో ఆత్మవిశ్వాసం పెంచారని ప్రధాని మోదీ అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అనేక చర్యలు చేపట్టామన్నారు. ఎన్ని విపత్తులు వచ్చినా దేశంలో అభివృద్ధి ఆగలేదని ప్రధాని మోదీ అన్నారు.

## లోక్‌సభ ఎన్నికలకు ముందే
# సిఏఏ అమలు

- ఇది ఎవరి హక్కులను హరించేది కాదు
- కేవలం బాధితులకు అండగా నిలచే చట్టం మాత్రమే
- ముస్లింలను కొందరు రెచ్చగొడుతున్నారు
- ఈ సారి 370 సీట్లతో పక్కాగా గెలుస్తున్నాం
- గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో అమిత్ షా వెల్లడి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(శ్రీచక్ర) :**

దేశంలో సీఏఏ అమలు చేయడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలోపు పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ని నోటిఫై చేసి అమలు చేస్తామని అమిత్ షా తెలిపారు. ఈ చట్టాన్ని డిసెంబర్ 2019లో పార్లమెంట్ ఆమోదించిందని.. ఇది ఎవరి పౌరసత్వాన్ని హరించదన్నారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సహా ఇతర దేశాల నుంచి వచ్చిన శరణార్థులకు పౌరసత్వం అందించే చట్టం అని అమిత్ షా పేర్కొన్నారు. .గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. సీఏఏ సహా అనేక రాజకీయ అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు.ఈసారి 400కు పైగా సీట్లు సాధించి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సస్పెన్స్ ఏమీ లేదని.. ఈసారి కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలన్నీ విపక్ష స్థానంలోనే ఉంటాయన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని తమ ప్రభుత్వం రద్దు చేసిందని.. ఈ కారణంగానే దేశ ప్రజలు బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు ఇచ్చి ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్‌డి), శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి), మరికొన్ని ప్రాంతీయ పార్టీలు జాతీయ ఎన్‌డిఎ కూటమిలో చేరడంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు షా స్పందిస్తూ.. బీజేపీ కుటుంబ నియంత్రణను నమ్ముతోందని అన్నారు. కానీ రాజకీయాల్లో కాదన్నారు. పొత్తులపై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రపై స్పందించిన అమిత్ షా.. 1947లో దేశ విభజనకు కాంగ్రెస్ పార్టీనే కారణమని, ఇలాంటి పాదయాత్రను కొనసాగించే హక్కు నెహ్రూ-గాంధీ వారసులకు లేదన్నారు. పార్లమెంట్‌లో శ్వేతపత్రం విడుదల చేయడంపై ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన అమిత్ షా.. 2014లో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ కూటమి దేశం ముందు ఎలాంటి గందరగోళ పరిస్థితిని మిగిల్చిందో తెలుసుకునే హక్కు దేశానికి ఉందన్నారు. 2014లో ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉందన్నారు. ఎక్కడ చూసినా అవినీతి, మోసాలే ఉన్నాయన్నారు. ఇప్పుడు భారతదేశం ఆర్థికంగా పురోగమిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. 10 సంవత్సరాల తర్వాత తమ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించిందన్నారు. భారీ స్థాయిలో విదేశీ పెట్టుబడులు తీసుకువచ్చిందన్నారు. ఎక్కడా అవినీతి జరుగలేదన్నారు. అందుకే ఇప్పుడు శ్వేతపత్రం విడుదల చేశామని చెప్పారు కేంద్రమంత్రి. ఇదే సమయంలో రామమందిరం గురించి కూడా అమిత్ షా ప్రస్తావించారు. రామ జన్మ భూమిలో గుడి కట్టాలన్నది 500 ఏళ్లుగా ప్రజల డిమాండ్ ఉందని, కానీ బుజ్జగింపు రాజకీయాలు, శాంతిభద్రతలను నెలకొల్పే ఉద్దేశంతో రామమందిర నిర్మాణానికి అవకాశం ఇవ్వలేదన్నారు. కానీ, ఇప్పుడు తమ ప్రభుత్వం రామ మందిరాన్ని పూర్తి చేసిందని చెప్పారు. పౌరసత్వ (సవరణ) చట్టం 2019లో రూపొందించడం జరిగింది. ఈ చట్టాన్ని లోక్‌సభ ఎన్నికలకు ముందు భారతదేశం అంతటా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అమిత్ షా తెలిపారు. ఈ చట్టానికి సంబంధించి నియమాలు జారీ చేస్తామన్నారు. ఈ చట్టంపై ముస్లిం సమాజానికి తప్పుడు సమాచారం ఇస్తున్నారని, రెచ్చగొడుతున్నారని అన్నారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లలో హింసను ఎదుర్కొని భారతదేశానికి వచ్చిన వారికి పౌరసత్వం ఇవ్వడానికి మాత్రమే అమలు చేయడం జరుగుతోందన్నారు. ఈ చట్టం ద్వారా ఎవరి పౌరసత్వం హరించేది లేదని స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందే అమల్లోకి వస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. కాంగ్రెస్ నాయకులు దేశాన్ని విభజించినప్పుడు.. మన పొరుగు దేశాల్లో కొందరు క్రైస్తవ మైనారిటీలు మిగిలిపోయారన్నారు. వాళ్లు ఆ దేశాల్లో దౌర్జన్యాలను ఎదుర్కొన్నప్పుడు.. భారత్‌లోకి వాళ్లను ఆహ్వానిస్తామని, పౌరసత్వం కూడా ఇస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ.. ఇప్పుడు వాళ్లు వెనకడుగు వేస్తున్నారని, దీనిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అమిత్ షా విమర్శించారు.

# పోరాడాల్సిందిపోయి వంగివంగి దండాలా

- బీజేపీ మోసం చేస్తుంటే గాడిదలు కాస్తున్నారా
- అధికార వైసీపీ తీరుపై షర్మిల ఘాటు విమర్శలు
- వైఎస్సానర్ పాలన అయితే జలయజ్ఞం ఎందుకుచేయరని నిలదీత

**నర్సీపట్నం,ఫిబ్రవరి10(శ్రీచక్ర) :**



బీజేపీపై దండయాత్ర చేయల్సిన అధికార పార్టీ నేతలు వంగి వంగి దండాలు పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. రాష్ట్రానికి హోదా వచ్చి ఉంటే ఎన్నో పరిశ్రమలు వచ్చేవని.. ఇక్కడ 25 మంది ఎంపీలు ఉన్నారు..గాడిదలు కాస్తున్నారా అని విమర్శలు గుప్పించారు. బీజేపీ రాష్ట్రాన్ని మోసం చేస్తుంటే.. ఒక్క రోజు కూడా ఆందోళన చేసింది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీలు రాజీనామా చేసి ఉంటే..హోదా వచ్చి ఉండేది కదా అని నిలదీశారు. బీజేపీ మీద దండయాత్ర చేయాల్సింది పోయి.. వంగి వంగి దండాలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. నర్సీపట్నం నియోజకవర్గం ములగపుడి గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడారు. జగన్ మోహన్ రెడ్డి ఒక కుంభ కర్ణుడని ఎద్దేవ చేశారు. ఎన్నికల ముందు ఉద్యోగాలు అని నిద్ర లేచాడని.. 25 వేల ఆఃూఅ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు 6 వేల పోస్టులు వేశారని మండిపడ్డారు. మద్యపాన నిషేదం చేయకపోతే ఓటు అడగను అన్నాడని..నిషేదం పక్కన పెడితే ..సర్కారే మద్యం అమ్ముతుం దన్నారు. జగన్ వాగ్దానాలు అన్ని మద్యం షాపుల్లో బ్రాండ్ పేర్లతో ఉన్నాయని పేర్కొన్నారు. కల్తీ మద్యం అమ్ముతూ జనాలను చంపుతున్నారని ఆరోపించారు. గత 10 ఏళ్లుగా రాష్ట్రానికి రావాల్సిన హక్కులు ఒక్కటి అమలు కాలేదని..రాష్ట్ర విభజన హామీలు, రాజధాని నిర్మాణం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. వైఎస్సార్ చనిపోయాక జగన్ అక్రమాస్తుల కేసులో వైఎస్సార్ పేరు చేర్చడం కాంగ్రెస్ పార్టీ కావాలని చేసిన తప్పు కాదని షర్మిల స్పష్టం చేశారు. అది తెలియక చేసిన పొరపాటే కానీ.. తెలిసి చేసిన పొరపాటు కాదన్నారు. వైఎస్ఆర్ పేరు ఎఫ్ఐఆర్‌లో పెట్టిన విషయం తమకు తెలియదని సోనియా గాంధీ ఈ విషయం తనతో స్వయంగా చెప్పిందన్నారు. వైఎస్సార్ కుటుంబం అంటే గాంధీ కుటుంభానికి ఇప్పటికీ మమకారం ఉందని..వైఎస్సార్ అంటే సోనియాకి గౌరవం అని పేర్కొన్నారు. నా మనసు నమ్మింది కాబట్టే.. కాంగ్రెస్ లో చేరానని స్పష్టం చేశారు. రాష్ట్రానికి, వైఎస్ కుటుంబానికి కాంగ్రెస్ ఏ మాత్రం మోసం చేయలేదని స్పష్టం చేశారు. వైఎస్సార్ ఆశయాలు సాధన అంటే జలయజ్ఞం ప్రాజెక్టులు మొత్తం పూర్తి చేయాలి కదా.. ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలి కదా అన్నారు ఎందుకు జలయజ్ఞం ప్రాజెక్ట్ లను నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు. జగన్ అన్న ప్రభుత్వంలో వ్యవసాయం దండగా అనిపించేలా చేశాడన్నారు. గిట్టుబాటు ధర లేదు, పంట నష్ట పరిహారం లేదు, సబ్సిడీ పథకాలు పూర్తిగా ఎత్తివేశారని వ్యాఖ్యానించారు. రైతులకు ప్రయోజనం పక్కన పెట్టి వాళ్ళ భూములే కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక యువత కూలి పనులకు పోతున్నారన్నారు.



## రామమందిర నిర్మాణం ప్రతి ఒక్కరి ఆకాంక్ష

- ప్రతి తరుణంలోనూ పోరాడుతూనే ఉన్నాం
- సుప్రీం తీర్పు..అయోధ్య నిర్మాణంలో కల సాకారం
- జనవరి 22 వేల సంవత్సారాల పాటు చరిత్రలో నిలుస్తుంది
- రాముడు లేని దేశాన్ని ఊహించుకోలేము
- పార్లమెంట్‌లో అయోధ్యపై చర్చలో అమిత్ షా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(శ్రీచక్ర) :**

అయోధ్యలో రామమందిర నిర్మాణం ప్రతి ఒక్కరి ఆకాంక్ష అని, కోట్లాదిమంది భారతీయుల కల అని హోంమత్రి అమిత్ షా అన్నారు. బాలక్ రామ్ ప్రాణప్రతిష్ఠ వేడుకలపై లోక్‌సభలో శనివారం చర్చ చేపట్టారు. ఈసందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. శ్రీరాముడు లేని భారత్‌ను ఊహించుకోలేమన్నారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ జరిగిన జనవరి 22వ తేదీ వేల సంవత్సరాల పాటు చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు.అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట అంశంపై ఇవాళ లోక్‌సభలో స్వల్ప కాలిక చర్చ జరిగింది. ఆ చర్చలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడారు. విష్ణు సంప్రదాయం ప్రకారమే ప్రధాని మోదీ .. అయోధ్య రామ ప్రతిష్టలో పాల్గొన్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రాణప్రతిష్ట వేడుక కోసం ప్రధాని మోదీ 11 రోజుల ఉపవాసం పాటించినట్లు చెప్పారు. ఆ సమయంలో ఆయన కేవలం కొబ్బరి నీళ్లు మాత్రమే తీసుకున్నట్లు వెల్లడించారు. విభిన్న భాషల్లో ఆయన రామభజన చేశారని, ఆ సమయంలో దేశవ్యాప్తంగా భక్తి ఉద్యమాన్ని నడిపించారని, కానీ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని రాజకీయం చేయలేదని అమిత్ షా తెలిపారు. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో జైశ్రీరామ్ అని నినాదాలు చేశామని, ఇప్పుడు ఆలయాన్ని పూర్తిగా నిర్మించామని, అందుకే ఇప్పుడు జై సియా రామ్ అనాలన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోనే ఈ భక్తి యాత్ర సాగిందన్నారు. ఆగస్టు 5వ తేదీన అయోధ్యపై తీర్పు వచ్చిన తర్వాత దేశంలో అల్లర్లు జరుగుతాయని చాలా మంది టెన్షన్‌కు గురయ్యారని, ఆలయం నిర్మాణ సమయంలోనూ ఇలాగే ఆలోచించారని, కానీ మోదీ సర్కార్ చాలా శాంతియుతంగా ఆ కార్యక్రమాలను నిర్వహించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు ఆగస్టు 5వ తేదీన ఇచ్చిన తీర్పును మనం గౌరవిం చాలన్నారు. అయోధ్యలో మందిర నిర్మాణం కోసం హిందూ సమాజం చాన్నాళ్లు పోరాడిందన్నారు. కేవలం రామమందిరాన్నే కాదు.. రామ సేతను కూడా ప్రధాని మోదీ నిర్మించారన్నారు. సుమారు 330 ఏళ్ల న్యాయపోరాటం తర్వాత రామ్‌లల్లా చివరకు తన నివాస స్థానానికి చేరినట్లు షా పేర్కొన్నారు. ప్రతి మతం, ప్రతి భాషలో రామాయణం ఉందన్నారు. షేక్ సదుల్లా మాష్‌కు చెందిన రామయన్ యే మాషి కూడా ఉందన్నారు. రాముడు లేదా రామచరిత్ర లేకుండా ఈ దేశాన్ని ఊహించలేమని షా అన్నారు. జనవరి 22వ తేదీ భవిష్యత్తు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రామమందిర ఉద్యమం లేకుండా ఈ దేశంలో ఏ ఒక్కరూ చరిత్రను చదవలేరు. 1528 నుంచి ప్రతి తరం ఏదో ఒక రూపంలో ఈ ఉద్యమాన్ని చూసింది. ఐదు శతాబ్దాల పాటు జరిగిన ఈ సుదీర్ఘ పోరాటానికి తెర పడింది. అయోధ్య భూవివాదంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు లౌకికవాదాన్ని చాటిచెప్పింది. దేశం కలలుగన్న అయోధ్య ఆలయం మోదీ ప్రభుత్వ హయాంలో సాకారమైంది. అని కేంద్రమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. 'జనవరి 22న జరిగిన ప్రాణప్రతిష్ఠ.. నవ భారత ప్రయాణానికి నాంది. శ్రీరాముడి లేని భారతాన్ని ఊహించుకునేవారికి మన దేశం గురించి పూర్తిగా తెలియదు. కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ వారు ఇంకా వలసవాద రోజుల్లోనే ఉన్నారు. చరిత్ర గురించి తెలుసుకోని వారికి ఎలాంటి గుర్తింపు ఉండదని అమిత్ షా అన్నారు. అయోధ్యలో నిర్మించిన ఎయిర్‌పోర్టుకు శ్రీరాముడి పేరు పెట్టాలని చాలా ప్రతిపాదనలు వచ్చాయని ఆయన తెలిపారు. కానీ, ప్రధాని మాత్రం మహర్షి వాల్మీకి పేరును సూచించారని, సమాజంలో అన్నివర్గాల వారికి సముచిత స్థానం కల్పించేందుకు ఆయన ఎల్లప్పుడూ కృషి చేస్తారని చెప్పారు.

## ఏపీలో పొత్తులపై ఇప్పుడేమీ మాట్లాడలేం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(శ్రీచక్ర) :**

ఏపీలో రాజకీయాలు వేగంగా మారిపోతున్నాయి. చంద్రబాబు ఢిల్లీ పర్యటన తర్వాత పొలిటికల్ వాతావరణం వేడెక్కింది. పొత్తులపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి. ఎన్నికల వేడి రాజుకుంటున్న సమయంలో, కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా పొత్తులపై స్పందించారు. ఏపీలో బీజేపీ పొత్తులపై త్వరలోనే నిర్ణయం ఉంటుందని తెలిపారు. ఏపీలో పొత్తులపై ఇప్పుడే ఏమీ చెప్పలేమంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు. ఇదే క్రమంలో త్వరలోనే ఎన్డీఏలోకి కొత్తమిత్రులు వస్తారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కుటుంబాలకే ఫ్యామిలీ ప్లానింగ్ కానీ రాజకీయాల్లో కూటమిలో ఎంత మంది సభ్యులుంటే అంత బలమని అభిప్రాయపడ్డారు. ఎన్డీఏ కూటమిలోని మిత్రులను తామెప్పుడూ బయటకు పంపించలేదని.. ఆయా రాష్ట్రాల్లో ఉన్న రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని బయటకు వెళ్లి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. కానీ రాజకీయంగా ఎంత పెద్ద కూటమి ఉంటే అంత మంచిదని భావిస్తున్నామని బీజేపీ అగ్రనేత అమిత్ షా తెలిపారు. ఎన్డీఏ కూటమిలో నుంచి టీడీపీ, అకాలీదళ్, శివసేన పార్టీలు గతంలో బయటకు వచ్చేశాయి. 2014 ఏపీ శాసనసభ ఎన్నికలకు బీజేపీతో కలిసి వెళ్లారు చంద్రబాబు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ వారికి మద్దతు ప్రకటించింది. 2019 లో ఏపీ శాసనసభ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ వేర్వేరుగా పోటీచేశాయి. ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్నాయి. టీడీపీ అధినేత చంద్రబాబు ఇటీవలే ఢిల్లీ వెళ్లి వచ్చారు. ఢిల్లీలో అమిత్ షాతో పాటు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో చంద్రబాబు చర్చలు జరిపారు. అయితే చంద్రబాబు ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఢిల్లీ వెళ్లారు. ప్రధాని మోదీతో పాటుగా కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. దీంతో ఏపీ పాలిటిక్స్ కాస్తా ఓవర్ టు ఢిల్లీగా మారిపోయింది. అయితే ఇలాంటి సమయంలోనే పొత్తులపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీతో పొత్తు కోసం తెగ వెంపర్లాడుతున్న టీడీపీకి ఏం జరుగుతుందో అన్న భయంలో కొనసాగుతూనే ఉంది. ఈ లోగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నర్మగర్భంగా చేసిన కొన్ని వ్యాఖ్యలు టిడిపిలో గుబులు రేపుతున్నాయి. దేశ రాజకీయాలు, వేర్వేరు రాష్ట్రాల్లో పొత్తుల గురించి మీడియాతో మాట్లాడారు. దక్షిణాదిన మాత్రం నమ్మదగ్గ, విశ్వసనీయమైన మిత్రుల కోసం చూస్తోంది.

# బాలల హక్కుల పరిరక్షణలో అధికారులంతా పూర్తి భాధ్యత వహించాలి

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మావతి

**కర్నూలు, ఫిబ్రవరి 10(శ్రీచక్ర):**

బాలల హక్కుల పరిరక్షణలో అధికారులంతా భాగస్వామ్యం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సిపిసిఆర్) సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు, కర్నూలు పట్టణంలో జి. పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజ్ నందు కర్నూలు, కడప, చిత్తూరు, అనంతపురం, ఉమ్మడి జిల్లాల స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,బాలల సంరక్షణ విభాగాలు, కార్మిక శాఖ,విద్యా శాఖ,పోలీసు శాఖ,వైద్య ఆరోగ్య శాఖ,గ్రామీణ అభివృద్ధి శాఖ,బి.సి.వెల్ఫేర్,ట్రైబల్ వెల్ఫేర్, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు మరియు చైల్డ్ హెల్ప్ లైన్-1098,బాలలతో కలసి పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులుతో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ సమన్వయంతో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ రోహిణీ ఆధ్వర్యంలో జరిగిన ప్రాంతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన అనంతరం వీరు మాట్లాడారు. 4 జిల్లాల్లో ఇటీవల కాలంలో నమోదైన బాలకార్మిక కేసులు ఎన్ని, వీరికి ప్రభుత్వం అందిస్తున్న మ్యాచింగ్ గ్రాంట్ పై ఎటువంటి చర్యలు చేపట్టారు,లబ్ది పొందిన వారి పూర్తి వివరాలపై కార్మిక శాఖాధికారులు నుండి ఆరా తీశారు. అలాగే ఈ 4 జిల్లాల్లో గత రెండేళ్లుగా జరిగిన బాల్య వివాహాల కేసులు ఎన్ని నమోదు జరిగాయి,పోలీసులు ఎన్ని ఎఫ్ ఐ ఆర్ లు బుక్ చేశారు, ఎంత మంది బాలికల ను తిరిగి బడి లో చేర్పించారు వారి వివరాలు, బాల్య వివాహాల చట్టంపై ఎన్ని అవగాహనా కార్యక్రమాలు చేపట్టారో చర్చించారు,పోక్సో కేసులు యెన్ని నమోదు చేశారు,ఆయా కేసుల్లో జన్మించిన పిల్లలకు జనన ధృవీకరణ పత్రాలు జారీ చేయడంలో ఎదురౌతున్న సమస్యలపై వైద్య ఆరోగ్య శాఖ,స్త్రీ,శిశు సంక్షేమశాఖ,విద్యా శాఖల సమన్వాయంపై అధికారులుతో చర్చించారు.అలాగే కార్పొరేట్,ప్రైవేటు పాఠశాలల్లో బాలల హక్కుల ఉల్లంఘనలు ఏ రూపంలో జరుగుతున్నాయి, విద్యా శాఖ,చైల్డ్ హెల్ప్ లైన్-1098 విభాగం, స్త్రీ,శిశు సంక్షేమశాఖలు సమన్వయంతో ఎలా వీటిని ఎలా అధిగమిస్తున్నారో కూలంకషంగా చర్చించారు,అలాగే మరిన్ని బాలల హక్కులు వారి సంక్షేమంపై ప్రభుత్వ శాఖల సహకారం, నిరాసక్తత వ్యక్తపరుస్తున్న అధికారుల వివరాలు సేకరించారు,ఇటువంటి అధికారులు తప్పనిసరిగా సహకరించాల్సిందిగా ఆదేశాలు జారీచేశారు. అలాగే గిరిజన ప్రాంతాల్లోని వివిధ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందుతున్న సుచి, సుభ్రతతో భోజనం అందు తున్న తీరు తెన్నులు,ప్రభుత్వం నుండి అందుతున్న సహాయ సహకారాలు,అధికారులు సమన్వయంపై చర్చించారు.గిరిజన ప్రాంతాల్లో తండ, గూడెం, గైర్హాజర వుతున్న ఉపాధ్యాయులు,నాన్ టీచింగ్ ఉద్యోగుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా బత్తుల పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో బాలల హక్కులు గెలవాలి,వారి సంక్షేమం శత శాతం నెరవేరాలనే ఏకైక ధ్యేయంతో పాటు చర్చించిన వివిధ అంశాలతో ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నామని అన్నారు. అదేవిదంగా మరియొక మెంబర్ ఆదిలక్ష్మి గారు మట్లాడుతూ ఇలాంటి మీటింగ్స్ ను మూడు నెలలకు ఒకసారి నిర్వహించు కోవాలని కోరారు. చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ప్రోగ్రాం డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబి మట్లాడుతూ రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణ, చట్టాలపై అవగాహన కల్పించే దిశగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రాంతీయ స్థాయి సదస్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ సదస్సులో.. కర్నూలు జిల్లా రీజినల్ జాయింట్ డ్కెరెక్టర్ రోహిణి, అనంతపురం ప్రాజెక్టు డ్కెరెక్టర్ డాక్టర్ శ్రీదేవి, బాలల సంక్షేమ సమితి సభ్యులు, 4 జిల్లాల డీ సీ పీ ఓ లు, ఎస్ ఏ ఏ మేనేజర్ లు , పోలీస్ శాఖ, మరియు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.




## శంఖారావం కార్యక్రమంతో ప్రజలకు భరోసా కల్పించనున్న నారా లోకేశ్

కర్నూల్ టిడిపి ఇంఛార్జ్ టి.జి భరత్

**కర్నూలు, ఫిబ్రవరి 10(శ్రీచక్ర):**



రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు శంఖారావం అనే కార్యక్రమానికి తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ శ్రీకారం చుట్టారని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ తెలిపారు. శనివారము నగరంలోని మౌర్య ఇన్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమంతో ఆయన పర్యటిస్తారని చెప్పారు. 40 నుండి 50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో లోకేశ్ పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటార న్నారు. ఈ కార్యక్రమం ద్వారా తమ పార్టీ కార్యకర్తలు లోకేశ్‌కు మరింత చేరువై తమ అభిప్రాయాలు పంచుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రభుత్వంలో పెరిగిన ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రానున్న తమ ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు.

## నగరంలోని హరిహర క్షేత్రంలో వైభవంగా శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- ధ్వజారోహణతో బ్రహ్మోత్సవాలకి శ్రీకారం చుట్టిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్



**కర్నూలు, ఫిబ్రవరి 10(శ్రీచక్ర):**

మంచి హృదయంతో సనాతన ధర్మాన్ని ఆచరిస్తే వారు తలచుకున్న కార్యం తప్పక సిద్ధిస్తుందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. సంకల్పాగ్ నందు ఉన్న హరిహర క్షేత్రంలో శ్రీవారి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలను ధ్వజారోహణ చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పవిత్ర తుంగభద్రా నదీతీరంలో ఈ ఆలయం కట్టిన వేళ విశేషం, అలాగే ఇక్కడ బ్రాహ్మణులు ఎంతో నిష్టగా పూజలు నిర్వహించడం వల్ల ఈ ఆలయానికి ఒక ప్రత్యేకత ఏర్పడిందన్నారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభించే రోజున, అలాగే ముగింపు చక్రస్నానం రోజున గరుడ పక్షి వచ్చి మూడు ప్రదక్షిణలు చేసి వెళ్లడం అనేది నిజంగా అద్భుతం అన్నారు. కొందరు దేవుడిని, సనాతన ధర్మాన్ని నమ్మమని అంటుంటారని.. అటువంటి వారు కూడా ఇక్కడికి వచ్చి ఈ అద్భుతాన్ని వీక్షించవచ్చున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలను తిరుమలలో జరిగిన విధంగా, అదే పద్ధతిలో అంతే నిష్టగా ఇక్కడి పూజారులు నిర్వహించడం ఎంతో అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రతి ఏడాది జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు ప్రజలందరూ తరలివచ్చి స్వామివారి అనుగ్రహం పొందాలని టీజీ వెంకటేష్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ శర్మ, చంద్రశేఖర కల్యూర మరియు వేద పండితులు పాల్గొన్నారు.

## కర్నూలు బంగారుపేటలోనినాటు సారా స్థావరాలపై విస్తృతంగా దాడులు

- జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్



**కర్నూలు, ఫిబ్రవరి 10(శ్రీచక్ర) :**

జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పీ విజయ శేఖర్ ఆధ్వర్యంలో కర్నూలు రెండవ పట్టణ పోలీసులు శనివారం కర్నూలు బంగారు పేటలో నాటు స్దావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ దాడుల్లో 19 వందల లీటర్ల నాటు సారా ఊట బెల్లంను ధ్వంసం చేసి, 250 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో కర్నూలు టు టౌన్ సిఐ ఇంథియాజ్ భాషా , ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రాలయం కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

మంత్రాలయం కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి పెద్దకడబూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుడిసె నర్సింహులు శనివారం విజయవాడలో ధరఖాస్తు సమర్పించారు. ఇందులో డీసీసీ మాజీ అధ్యక్షులు సుధాకర్ బాబు, ఐఎన్ టీయుసి జిల్లా కార్యదర్శి బొగ్గుల పరమేష్, ఎస్సీ సెల్ నాయకులు బజారప్ప, కాంగ్రెస్ పార్టీ నేత దేవిశెట్టి ప్రకాష్ ఉన్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వ ఆగడాలను అరికట్టేందుకు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంత్రాలయ నియోజకవర్గంలో గట్టి పోటి ఇస్తుందన్నారు.

## కీరదోస జ్యూస్‌తో అధిక బరువుకు చెక్..!



ఇప్పటి రోజుల్లో దాదాపు అందరూ ఎదుర్కొంటున్న సమస్య పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు. శరీరంలో పేరుకుపోవడం వలన అనారోగ్య సమస్యలు మొదలవుతాయి.మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నబరువు తగ్గించుకోవాలన్నా మనం తీసుకునే ఆహారంలో మార్పు. ఎంతైనాఅవసరం.బరువు తగ్గించుకోవడం ప్రతి ఒక్కరికి అనివార్యంగా మారింది.చాలా మంది ఈ సమస్యతో బాధపడుతు న్నారు. అనేకమందిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. దీంతో గుండె సంబంధ వ్యాధులు హై బీపీ, డయాబెటిస్ వస్తున్నాయి. అలాంటివారు నిత్యం వ్యాయామం చేయాలి. దాంతోపాటు కింద చెప్పిన విధంగా రోజు తీసుకోవాలి. దీంతో అధిక బరువు బాణపొట్ట సమస్యలు రెండేటి నుంచి విముక్తి లభిస్తుంది. ఈ కీరదోస జ్యూస్ ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. కీర దోసకాయ తీసుకుని ముక్కలుగా కట్ చేయాలి. ఆ ముక్కల్లో ఒక నిమ్మకాయను పూర్తిగా రసం పిండాలి. ఒక టేబుల్ స్పూన్ అల్లం రసం, రెండు టేబుల్ స్పూన్ల అలోవెరా జ్యూస్, ఒక కప్పు నీటిలో ఆ మిశ్రమం వేయాలి. అనంతరం అన్నిటిని మిక్సీ పడితే జ్యూస్ తయారైనట్టే దీన్ని రోజు తాగడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. అవేంటంటే.. కీరదోస జ్యూస్ ను రోజు తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ పోతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. బాన పొట్ట కరిగిపోతుంది. శరీరంలో ఉండే విష పదార్థాలు బయటికి వెళ్లిపోయి శరీరం శుభ్రంగా మారుతుంది. శరీరంలో అతిగా ఉండే నీరు తొలగిపోతుంది. సాధారణమైన కీరాలో సాధారణ గుణాలు ఉన్నాయి. కీరా లో శరీరానికి కావాల్సిన అనేక విటమిన్లు ఉన్నాయి. ఈ కీరాలో మెగ్నీషియం, సిలికాన్ తో పాటు ఇంకా అనేక పోషక పదార్థాలు ఉన్నాయి. ఈ పోషకాలు ఉండటం వల్ల శరీరం అనారోగ్యాల బారిన పడకుండా ఉంటుంది. మనకు రక్షణ కలుగుతుంది. ప్రతిరోజు కొన్ని కీర ముక్కల్ని తినడం వలన బరువు తగ్గుతారు. శరీరంలోని మలినాలు కూడా తొలగిపోతాయి

## లోకేష్ శంఖారావంతో ప్రజలకు భరోసా

పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**కల్లూరు, ఫిబ్రవరి 10(శ్రీచక్ర) :**



రాష్ట్రంలో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచ కాలకు వ్యతిరేకంగా ఈనెల 11 నుంచి తెలుగుదేశం పార్టీ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన నాదమే శంఖారావం అని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమంతో పర్యటించి జగన్ ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు కార్యకర్తలకు తెలియజేయనున్నారన్నారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టిడిపి ప్రతిష్టాత్మకంగా శంఖారావం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నారా లోకేష్ బాబు శంఖారావం చేపట్టనున్నారని ఇందులో భాగంగా రానున్న 40- 50 రోజులలో 120 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఈ పర్యటన జరగనుందన్నారు. ఈ కార్యక్రమంతో తెలుగుదేశం పార్టీ చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి చేరువ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే యువగలం పాదయాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో, పట్టణాలలో సుమారు 220 రోజులపాటు 3132 కిలోమీటర్ల మేర లోకేష్ బాబు దిగ్విజయంగా పాదయాత్ర చేసి ప్రజలకు చేరువయ్యారన్నారు. యువ గళం యాత్రను ఉత్తరాంధ్రలో కొనసాగించాలనుకున్న టిడిపి అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టుతో అడ్డంకులు ఎదురయ్యాయన్నారు. ఇప్పుడు చేపట్టనున్న ఈ శంఖారావంతో ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు ఓ వైపు భరోసా కల్పించడమే గాక మరోవైపు కార్యకర్తలకు చేరువకావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం దిగ్విజయం కావడానికి అన్ని వర్గాల వారు మద్దతు తెలియజేయాలని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గౌరు కోరారు.

## కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా

**పెద్దకడబూరు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పెద్దకడబూరు మండలంలోని కంబదహాళ్ గ్రామానికి చెందిన గోవర్ధన్ రెడ్డి శనివారం స్పష్టం చేశారు. మంత్రాలయం నియోజకవర్గం నుండి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని స్పష్టం చేశారు. మా కుటుంబం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీకి చేందినదని అన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే టికెట్ కోసం దరఖాస్తు కూడా సమర్పించానని, అధిష్టానం అవకాశం ఇచ్చినా ఇవ్వకపోయినా నియోజకవర్గం లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సైనికుల్లా పని చస్తానని తెలిపారు.

# డంపింగ్ యార్డ్‌తో పొంచి ఉన్న ప్రమాదం


- కలుషితమవుతున్న కాళంగి నది నీరు
- పొగతో కమ్ముకుంటున్న జాతీయరహదారి



**సూళ్లూరుపేట ప్రతినిధి, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

సూళ్లూరుపేట మున్సిపాలిటీ వారి నిర్వహణలో ఉన్న డంపింగ్ యార్డ్ కారణముగా ప్రమాదం పొంచి ఉంది, జాతీయ రహదారికి ప్రక్కనే ఉన్న ఈ డంపింగ్ యార్డ్‌లో అప్పుడప్పుడు మంటలు అంటుకుని పెద్ద ఎత్తున పొగలు కమ్ముకు వస్తున్నాయి. ఈ పొగలు కారణముగా జాతీయరహదారి అంతా దట్టమైన పొగతో నిండిపోవడం జరుగుతుంది. ఈ కారణముగా ముందువెళ్లే వాహనాలు కనిపించక వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం కలిగే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, జాతీయరహదారి ప్రమాదాలు జరగకుండా చూసుకోవలసిన ఎన్ హెచ్ అధికారులు కానీ టోల్ గేట్ వారు కానీ ఈ డంపింగ్ యార్డ్ పొగ గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి,అలాగే డంపింగ్ యార్డ్ లోని చెత్త కాళంగి నదిలోకి జారుకోవడం తో మరో ప్రమాదం ముంచుకొస్తుంది ,నది లోని నీటి లో చెత్త కలిసి నీరంతా కలుషితంగా మారిపోతుంది ,దీని వలన పట్టణం లోని బోరుల్లో ,బావుల్లో కలుషిత ఊట వచ్చే ప్రమాదం కూడా ఉందని పట్టణ వాసులు వాపోతున్నారు , డంపింగ్ యార్డ్ లోని పొగ పట్టణం లోకి రావడం కారణముగా పట్టణ వాసులు కలుషిత గాలిని పీల్చి అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం కూడా పొంచి ఉంది. మునిసిపల్ అధికారులు స్పందించి వెంటనే తగిన చెర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

# శ్రీవారి సన్నిధిలో బల్లి కళ్యాణ్ దంపతులు



**గూడూరు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుని దర్శంచుకున్న ఆంధ్రప్రదేశ్ హోమ్ మంత్రి తానేటి వనితమ్మ.శ్రీవారిని దర్శించుకున్న మరో ముఖ్య అతిధి ప్రభుత్వవిప్ ఎమ్మెల్సీ విక్రాంత్ టీటీడీ బ్రేక్ దర్శనం లో స్వామి వారిని దర్శించుకొని స్వామి వారి ప్రసాదాలు స్వీకరించిన ఆంధ్రప్రదేశ్ హోమ్ మంత్రి వనితమ్మ, ఎమ్మెల్సీ విక్రాంత్, ఎమ్మెల్సీ బల్లి దంపతులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వర స్వామి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనితమ్మ, శాసన మండలి సభ్యులు %డ%ప్రభుత్వవిప్ విక్రాంత్ తో కలిసి, దర్శంచుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, టీటీడీ మెడికల్ అడ్వైసర్ డాక్టర్ శ్వేతా దంపతులు. త్వరలో జరగబోయే రాజ్యసభ ఎన్నికలలో వైసీపీ మూడు రాజ్యసభ స్థానాలు కైవసం చేసుకోవాలి అని, రాబోయే శాసన సభ, పార్లమెంట్ ఎన్నికలలో కూడా ఈసారి మళ్ళీ వైసీపీ పార్టీ కి అత్యధిక స్థానాలు వచ్చేలా ఆశీర్వదించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్ళీ ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడ్డి అయ్యేలా అశీర్వదించాలని కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ని వేడుకొన్నట్లు ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్, డాక్టర్ శ్వేతా దంపతులు తెలిపారు.

# సత్యవేడుస్వతంత్ర అభ్యర్థిగా కృష్ణారావు



**శ్రీకాళహస్తి రూరల్, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా వెంపల్లా కృష్ణారావు పోటీచేయనున్నారు. కేవీబీ పురం మండలం గుంటిపేడు గ్రామానికి చెందినకృష్ణారావు ఐటీఐ వరకు చదువుకున్నారు అనంతరం జర్న లిస్ట్‌గా పనిచేస్తున్నారు నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమ స్యలపై పూర్తి అవగాహన కల్గివు న్నాడు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో నాయకులు పాత్రికేయులుమరియు అనుచరగణం కల్గివు న్నాడు ముఖ్యంగా నియోజకవర్గంలో అధిక స్థాయిలోబంధువర్గాని కలిగివున్నరు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నిరంతరం పోరాడుతూ ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారానికి కృషిచేస్తున్నాడు.

# క్రీడలు మానవ జీవితంలో భాగం కావాలి

**శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి తాడివలస దేవరాజ్**



**చీరాల, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

చీరాల రామాపురం లోని ఆల్టస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల డిస్ట్రిక్ట్ పవర్ లిఫ్టింగ్ అండ్ టెన్నిస్ క్వాయిడ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ దేవరాజు తాడివలస పాల్గొన్నారు.వివిధ విభాగాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు మెడల్స్ అండ్ సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ... విద్యార్థులకు మానసిక వికాసానికి మరియు ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో తోడ్పడుతాయి అని అన్నారు.క్రీడలు మానవ జీవితంలో భాగం కావాలన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల మరింత శ్రద్ధ చూపుతూ ప్రతిరోజు తప్పకుండా ఒక గంట నుండి రెండు గంటల పాటు తల్లిదండ్రులు పిల్లలతో ఆటలకి సమయం కేటాయించాలని తెలిపారు.అనంతరం ప్రిన్సిపాల్ మంజునాథ్ మాట్లాడుతూ...విద్యార్థులు ఒత్తిడిని జయంచాలంటే ఆటలు ఎంతో ముఖ్యం అన్నారు.ఆటలను విద్యార్థుల తల్లిదండ్రులు క్రమం తప్పకుండా ప్రోత్సహించాలి అన్నారు.ఈ కార్యక్రమము లో వేటపాలెం పిటి. మమత,స్కూల్ పిటి శ్రీకాంత్, ఏఓ. పాలేటి, విజయకుమార్,స్కూల్ ఇన్చార్జ్ లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లోకేష్ పూరించిన నాదమే శంఖారావం

**టిడిపి ఇంచార్జ్ ఎం ఎం కొండయ్య**



**చీరాల, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

ఈనెల 11 నుంచి తెలుగుదేశం పార్టీ యువ నేత నారా లోకేష్ శంఖారావం పర్యటన ప్రారంభవుతుందని చీరాల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కొండయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ...జగన్ మోహన్ రెడ్డి వైసీపీ నాయకుల అరాచకాల కు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పూరించిన నాదమే శంఖారావం అని అన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గం శంఖారావంతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వం దౌర్జన్యాలపై ప్రజలకు కార్యకర్తలకు తెలియజేయునన్నారని అన్నారు. నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టిడిపి శంఖారావం అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారని తెలియజేశారు. రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారని తెలిపారు.శంఖారావం ద్వారా బాబు హామీ భవిష్యత్తుకు హామీ మరియు సూపర్ సిక్స్ పథకాలను రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. వైయస్సార్ సిపి నేతల అవినీతి అన్యాయానికి వ్యతిరేకంగా 220 రోజులపాటు 3132 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా కార్యకర్తలు నేరుగా నారా లోకేష్ తో తమ అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి గౌరవం పివి

- మాజీ ప్రధాని పీవి కి భారతరత్న ప్రకటించడం హర్షణీయం
- బ్రాహ్మణ సేవా సంక్షేమ ట్రస్ట్




**ఒంగోలు టౌన్, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

తెలుగుదేశం జాతి గౌరవం, బ్రాహ్మణ జాతి ఆత్మ గౌరవం, మాజీ ప్రధాని పి వి నరసింహారావుకు కేంద్రం భారతరత్న ప్రకటించడం హర్షణీయం అన్నారు. నగరంలోని స్థానిక గాంధీనగర్ నగర్ లోని శ్రీ సీతారామ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బ్రాహ్మణ సేవా సంక్షేమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముందుగా అయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ పాములపర్తి వేంకట నరసింహారావు జూన్ 28, 1921న జన్మించారని, ఒక న్యాయవాది, భారతదేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా 1991 నుంచి 1996 దాకా పనిచేశాడన్నారు. ఈయన బహుభాషావేత్త, రచయిత కూడా అని ఈ పదవిని అధిష్టించిన మొదటి దక్షిణాత్యుడు, ఒకే ఒక్క తెలుగువాడు పి వి కావడం మన అదృష్టం అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజం వేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి అని, అదే సమయంలో దేశభద్రతకు సంబంధించిన బాబ్రీ మసీదు కూల్చివేత లాంటి కొన్ని సంఘటనలకు కూడా ఆయన సాక్షిగా ఉన్నాడని, 1957 లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించిన పి.వి రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రిగానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యా బలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం ఆయన ఘనకార్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టి - అడ్మినిస్ట్రేషన్ శివదేవుని మురళీధర్ శర్మ, ట్రస్ట్ కోశాధికారి డా. లంకా ప్రసన్న కుమార్ శర్మ, ట్రస్ట్ సభ్యులు సూరపరాజు రాము, పెర్ణమిట్ట నరసింహా రావు, సంఘభోట్ల వేంకట మల్లిఖార్జున ప్రసాద్, పోగుల దుర్గా ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవి ఆశయాలను కొనసాగిస్తామని ట్రస్ట్ సభ్యులు ప్రమాణం చేశారు.

# రోడ్డు మరమ్మత్తులకు శంకుస్థాపన



**ఏఎస్ పేట, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

ఏఎస్ పేట మండలంలోని అక్బరాబాదు వద్ద రోడ్డు మార్గంలో మరమ్మత్తు పనులను ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి,యువ నాయకులు అభినవ్ రెడ్డి,ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గ వైసిపి నాయకులతో కలిసి ఆత్మకూరు శాసనసభ్యులు శ్రీ మేకపాటి విక్రం రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# తెలుగుదేశం పార్టీ గిరిజన కార్యకర్తకు అండగా నిలిచిన కాకర్ల



**ఉదయగిరి, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

ఉదయగిరి మండల కేంద్రం లోని ఎస్ టి కాలనీకి చెందిన తెలుగుదేశం కార్యకర్త జానకం బుజ్జమ్మ మరణించిన విషయాన్ని స్థానిక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఆయన మట్టి ఖర్చుల నిమిత్తం ట్రస్ట్ ప్రతినిధుల ద్వారా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పావులూరి అక్కమ్మ, ఖన్నా, అంకయ్య, బజ్జమ్మ, తుమ్మల కిరణ్,జల్సా యాదవ్, హరీష్ యాదవ్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు అండగా నిలుస్తున్న కాకర్ల సురేష్ కు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి నిత్యం నిరుపేదలకు ముఖ్యంగా తెలుగుదేశం కార్యకర్తలకు అండగా నిలుస్తూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ కు అభినందనలు తెలియజేశారు.

# పాము కాటుకు గురైన వ్యక్తికి ఆర్థిక సహాయం

**నియోజకవర్గ నాయకులు కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్**

**ఉదయగిరి/కలిగిరి, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**



కలిగిరి మండలములోని క్రిష్ణారెడ్డిపాలెం గ్రామము లోని ఎస్సీ కాలనీకి చెందిన దానబోయిన దర్శిని ప్రమాదవశాత్తు పాము కాటుకు గురైంది. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు వైద్య ఖర్చుల నిమిత్తం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ ను సహాయం కోరగా, వెంటనే స్పందించిన ఆయన తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దబ్బుగుంట బుజ్జయ్య (మాలకొండయ్య), సొలస రవి, తోకల మాల్యాద్రి , తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

**చీరాల, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

చీరాల మండల పరిధిలోని ఈపూరు పాలెం బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్ నందు వైయస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీరాల నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి,మరియు కరణం వెంకటేష్ బాబు పాల్గొన్నారు.అనంతరం (13,69,69,518/-) రూపాయల చెక్కు ను మహిళలకు అందించారు.ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ...ఆసరా నాలుగో విడత లో భాగంగా చీరాల మండల పరిధిలోని1565 పొదుపు సంఘాలకు13కోట్ల 69 లక్షల 69వేల 5వందల 18రూపాయలు జమ చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా మహిళల పట్ల ఆయనకున్న ప్రేమాభిమానాలు ఎనలేనివని వారు ఆర్థికంగా బలపడితేనే కుటుంబాలు బలపడతాయని తద్వారా రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మనందరం కూడా గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించుకుంటూ ఆర్థికపరమైన కష్టాలు ఎన్ని ఉన్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి ఎక్కడా కూడా పథకాలను ఆపకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకొని నవరత్నాలను అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.గతంలో డ్వాక్రా మహిళలు బ్యాంకులకు అప్పులు కట్టలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తూ రుణమాఫీ చేస్తానని చెప్పి వైయస్సార్ ఆసరా ద్వారా రుణమాఫీ చేశారన్నారు.99 శాతం ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిది అని అన్నారు.వైయస్సార్ ఆసరా పథకం ద్వారా నాలుగు విడతలుగా రుణమాఫీ చేశారని అన్నారు.మహిళలకు ప్రత్యేక సాధికారత,మహిళలకు చట్టసభల్లో కానీ మహిళలు తలెత్తుకొని తిరిగేలాగా ఏ ప్రభుత్వం చేయలేదని అన్నారు. 45 సంవత్సరాలు నిండిన కాపు మహిళలకు చేయూత ద్వారా వారిని కూడా ఆదుకున్నారని అన్నారు.మహిళలకు 50% చట్టసభల్లో అవకాశం కల్పించారని అన్నారు.పేదల పక్షపాతి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అని అన్నారు.రాబోయే ఎన్నికల్లో మరల జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు,మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాల రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగ జాయింట్ సెక్రెటరీ మల్లెల లలిత రాజశేఖర్, జిల్లా కార్యదర్శి బండారు శివ పార్వతి,నల్లబోతుల రాజకుమార్, బుర్ల సాంబశివరావు, బోయిన కేశవులు,బిట్రా శ్రీనివాసరావు,బొర్ల మురళీకృష్ణ,పృథ్వి ధనంజయ, పర్వతనేని శ్రీనివాసరావు,ఎరిపిల్లి రమణ,షేక్ మస్తాన్,మచ్చ సువార్త,గుంటూరు వెంకట సుబ్బారావు, బక్క అద్దంకి రెడ్డి, ఏపిఎం సుబ్బారావు, వివో లు తదితరులు పాల్గొన్నారు.




## గొర్రెపాటి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుపాటి



**పామూరు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

వైఎస్ఆర్సిపి ప్రకాశం జిల్లా సీనియర్ నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావుని ఒంగోలులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ అతని మిత్రబృందం. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ శ్రీనివాసరావుతో తమ కుటుంబానికి మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా వారి ఇరువురి మధ్య సుదీర్ఘంగా రాజకీయ చర్చలు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాడి మాలకొండయ్య, పుప్పాల రామ్మూర్తి, బండి రమేష్, వల్లం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెపాటి శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఆకుపాటి



**పామూరు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

వైఎస్ఆర్సిపి ప్రకాశం జిల్లా సీనియర్ నాయకులు గొర్రెపాటి శ్రీనివాసరావుని ఒంగోలులోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ సభ్యులు ఆకుపాటి వెంకటేష్ అతని మిత్రబృందం. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ శ్రీనివాసరావుతో తమ కుటుంబానికి మంచి స్నేహ సంబంధాలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా వారి ఇరువురి మధ్య సుదీర్ఘంగా రాజకీయ చర్చలు జరిగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాడి మాలకొండయ్య, పుప్పాల రామ్మూర్తి, బండి రమేష్, వల్లం విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో వధూవరులను ఆశీర్వదించిన కాకర్ల



**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

వింజమూరు మండలంలోని బొమ్మరాజుచెరువు గ్రామంలో చల్లా మహేశ్వరరావు - శ్రీమతి ధనమ్మ కుమార్తె చల్లా సీత వివాహ మహోత్సవమునకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ విచ్చేసి నూతన వధూవరులైన లక్ష్మీ నారాయణ - సీతలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి ఆర్థిక సహాయం

- అందించిన తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్


**ఉదయగిరి/కొండాపురం, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**



కొండాపురం మండలం లోని గొట్టిగుండాల గ్రామము నకు చెందిన మినుము రైతు పులివర్తి శ్రీను అప్పుల బాధతో పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకోవడంతో వెంటనే నెల్లూరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించారు. చికిత్స అందిస్తున్న క్రమంలో ఆయన మరణించారు. ఈ విషయమును స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉదయగిరి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల సురేష్ కు తెలిపారు. వెంటనే స్పందించిన ఆయన వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి స్థానిక నాయకులు ద్వారా తక్షణ ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పోలినేని చంద్రబాబు నాయుడు, ఉదయగిరి నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కొమ్మి ప్రభాకర్, టిడిపి నాయకులు బోయళ్ళ వెంగయ్య, మన్నెం యలమందయ్య, బోయళ్ళ చిన మాలకొండయ్య, వింజం కొండప నాయుడు,బోయళ్ళ కిష్టయ్య, పులివర్తి వెంకటేశ్వర్లు, కోవి తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భారతావని గర్వించదగ్గ మహా నేతలకు భారతరత్న హర్షణీయం

- భారతరత్న ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు
- టీడిపి రాష్ట్ర నాయకులు రామారావు






**ఒంగోలు టౌన్, ఫిబ్రవరి10 (శ్రీచక్ర) :**

పీవీ నరసింహారావు చరణ్ సింగ్, స్వామినాథన్ కు భారతరత్న ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామని టీడిపి నేత గోగినేని రామారావు అన్నారు. మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్ సింగ్, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ కు భారతరత్న ప్రకటించడం చాలా సంతోషకరం. తెలుగు జాతి ముద్దుబిడ్డ, బహుబాషా కోవిదుడైన పీవీ నరసింహారావు...ప్రధానిగా దేశానికి అందించిన సేవలు మరువలేనివి. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు పెట్టించారు. నేడు మనదేశం బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందంటే అందుకు ఆరోజు ఆయన వేసిన పునాదులే కారణం. ప్రధానిగా చరణ్ సింగ్ అందించిన సేవలు మరువలేనివి. అలాగే ఎంఎస్ స్వామినాథన్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. తన పరిశోధనలతో నూతన వంగడాలు సృష్టించడంతో భారతదేశ వ్యవసాయ ముఖ చిత్రమే మారిపోయింది. ఇటువంటి భరతమాత ముద్దుబిడ్డలకు దేశంలోనే అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రకటించిండం సంతోషకరమన అలాగే ఆంధ్ర రాష్ట్ర దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి సినీ నటులు పద్మశ్రీ ఎన్టీ రామారావు కు కూడా భారతరత్న ప్రకటించాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని గోగినేని రామారావు అన్నారు.

## కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని

**చీరాల, ఫిబ్రవరి 10 (శ్రీ చక్ర) :**



చీరాల పురపాలక సంఘం నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన విజయ సారధి ని శనివారం దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ జిలాని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కమిషనర్ విజయ సారధి కి షేక్ జిలాని పుష్ప గుచ్ఛం అందజేశారు.మున్సిపాలిటీ లోని ఉద్యోగుల అందరితో కలిసి మెలిసి ఉంటూ చీరాల మునిసిపాలిటీ ప్రజానీకానికి ఎటువంటి సమస్యలు లేకుండా అందుబాటులో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చీరాల కాంగ్రెస్ అభ్యర్థిగా దరఖాస్తు సమర్పించిన: దేవరపల్లి రంగారావు

**చీరాల, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయదలచుకున్న అభ్యర్థుల నుండి శనివారం దరఖాస్తులు స్వీకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా చీరాల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీకి సిద్ధమైన పార్టీ ఇంచార్జ్ దేవరపల్లి రంగారావు తన దరఖాస్తును శనివారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్,ఆంధ్ర రత్న భవన్ లో సమర్పించారు.అనంతరం చీరాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దేవరపల్లి రంగారావు మాట్లాడుతూ...2019 ఎన్నికల్లో కూడా చీరాల నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఇరువురి పార్టీలను బెంబేలెత్తించి గట్టి పోటీ ఇచ్చి నువ్వా నేనా అన్నట్టు గణనీయంగా బరిలో నిలిచాడు.మళ్లీ ఇప్పుడు 2024 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చీరాల నుంచి బరిలోకి దిగుతున్నానని అన్నారు.ఆంధ్రప్రదేశ్ పిసిసి చీఫ్ వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి రావటంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయింది అని అన్నారు.రేపు రాబోయే ఎన్నికల్లో చీరాలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ముందంజలో దూసుకుపోయే తట్లుగా చీరాల ప్రజానీకం కృషి చేస్తుందని తెలిపారు.ప్రతి ఒక్క కార్యకర్త కాంగ్రెస్ గెలుపే ప్రధాన లక్ష్యంగా పార్టీకి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చీరాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసిన బండారు సత్యనారాయణ

**ఉదయగిరి/వింజమూరు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో వింజమూరు మండల జనసేన అధ్యక్షులు బండారు సత్యనారాయణ ఉదయగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు కాశిరావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలు చర్చకు వచ్చాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉదయగిరి నియోజకవర్గ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సాగు త్రాగునీరు లేక ఈ ప్రాంతం ప్రజలు వలసలు వెళుతున్నారని తెలిపారు. టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే ఉదయగిరి పై ప్రత్యేక దృష్టి సాధిస్తామని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఉదయగిరి ప్రాంతం అన్న ఆ ప్రాంత ప్రజలన్న నాకు ప్రత్యేక అభిమానం అన్నారు. అదేవిధంగా టిడిపి జనసేన పొత్తులో భాగంగా ఎవరికి టికెట్ వచ్చిన శక్తి వంచన లేకుండా కృషిచేసి విజయం సాధించాలన్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని బుక్ లెట్ రూపంలో అధ్యక్షుల వారికి చూపించారు. ఈ విధంగా చేయడం చాలా బాగుందని ప్రత్యేకంగా వీరిని పవన్ కళ్యాణ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరు రవీంద్ర , సీతారాంపురం అధ్యక్షులు శ్రీనివాసులు, ఉదయగిరి కన్వీనర్ సురేందర్ రెడ్డి ,వెలుగోటి సురేష్ తదితరులు ఉన్నారు.



email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
రాజమండ్రి

# గొల్లపాలెంలో.. హైస్కూల్లో ఎన్‌సిసి సర్టిఫికెట్ పరీక్ష






- 61 మంది పరీక్షకు హాజరు

**కాజులూరు, ఫిబ్రవరి10 (శ్రీచక్ర) :**

కాజులూరు మండలం గొల్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్లో 18 ఆంధ్ర బేటాలియన్ కాకినాడ, ఎన్ సి సి ఎ సర్టిఫికెట్ పరీక్ష నిర్వహించారు .ఈమేరకు శనివారం గొల్లపాలం నుండి 25 మంది క్యాడేట్స్, వేళంగి హైస్కూలు నుండి 31 మంది, మొత్తం 61మంది పరీక్ష కి హాజరు అయ్యారని బేటాలియన్ కామాండింగ్ ఆఫీసర్ కల్నల్ సావన్ గౌడర్ తెలిపారు.పరీక్ష నిర్వహించడానికి హావల్దార్ గోపాల్, హావల్దార్ చైన్ సింగ్ వచ్చారని,వ్రాత పరీక్ష, డ్రిల్ పరీక్ష నిర్వహించారని గొల్లపాలెం ఎన్ సి సి ఆఫీసర్ జి. సునీల్ కుమార్ ఈసందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెచ్ఎం ఎం .వెంకటరాణి, వేళంగి ఎన్ సి సి కేర్ టెకర్ బి. రాంప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ పి. సత్యనారాయణ, వి.వి ఎస్ ఎన్ మూర్తి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అభివృద్ధి పనులపై పల్లెకి పోదాం కార్యక్రమం




- దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం
- పాలకోడేరు మండలం కన్వీనర్ ఇంజేటి వెంకటేశ్వర్లు

**భీమవరం, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

భారతీయ జనతా పార్టీ పల్లెకు పోదాం పాలకోడేరు మండల కన్వీనర్ ఇంజేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాలకోడేరు మండలం మైప గొల్లలకోడేరు, వేంద్ర ,వేంద్ర అగ్రహారం ,శృంగ వృక్షం ,బంటుమిల్లి గ్రామాలలో పల్లెకు పోదాం కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఇంజేటి వెంకటేశ్వర్లు కో కన్వీనర్ చెన్నం శెట్టి నాగరాజు పాలకోడేరు మండల అధ్యక్షులు ఐకే రాజు ఉపాధ్యక్షులు శ్రీరాముల సత్యనారాయణ ప్రవాసి కార్యకర్త వేంద్ర పెద్దిరాజు, వలవల వెంకటేష్ ,బిజెపి రామారావు, అచ్యుత రామ శర్మ మలపాక చెన్నం శెట్టి సుబ్బలక్ష్మి ,నీలిమ కృష్ణ రాంప్రసాద్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వీరవల్లి ప్రసాద్ రావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## అండలూరు ఎంపీటీసీ బొల్లంపల్లి శ్రీనివాస్ చౌదరికి మాతృవియోగం

- బొల్లంపల్లిని పరామర్శించిన వైసిపి నేతలు



**వీరవాసరం, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

భీమవరం నియోజకవర్గం వీరవాసరం మండలం అండలూరు ఎంపీటీసీ బొల్లంపల్లి శ్రీనివాస్ చౌదరి మాతృమూర్తి నాగరత్నం ఇటీవల స్వర్గస్తులయ్యారు. శనివారం పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు శ్రీనివాస్ చౌదరి ని పరామర్శించి నాగరత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నందమూరిగురువు సర్పంచ్ మేకల వెంకట చలపతిరావు మడుగుపాలెం సర్పంచ్ పరమేశ్వర రావు ముద్రగల్లా యేసు రాజు ఉత్తరపాలెం సర్పంచ్ కోడి వీరన్న, పంజా ప్రసాద్, నవుడూరు సర్పంచ్ భర్త శ్రీను, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు తూటే చిట్టిబాబు తోకలపూడి సర్పంచ్ వీరవల్లి శ్రీనివాస్, సుబ్రమణ్యం వీరవల్లి సత్యనారాయణ పెచ్చేటి శ్రీరామచంద్రమూర్తి, బాలేపల్లి సర్పంచ్ యార్రంశెట్టి శ్రీనివాసరావు, మత్స్యపురిపాలెం సర్పంచ్ కురేల్లా త్రిమూర్తులు వైసిపి నాయకులు వీరవల్లి రాధాకృష్ణ, జోగి శ్రీనివాస్, గుబ్బల శ్రీను గారు, చుండూరు ముసలయ్య, కొమ్మున శ్రీనివాస్, పాల రామకృష్ణ, అండలూరు వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హిందూమతంలో కాకి చాలా ప్రత్యేకం.. ?

హిందూ మతంలో గ్రహాలకు ప్రత్యేక స్థానం ఉంది. నవ గ్రహాల్లో సూర్యుడి తనయుడు శనీశ్వరుడిని న్యాయ దేవుడు అని పిలుస్తారు. శనీశ్వరుడు శివునికి గొప్ప భక్తుడు. కర్మ ప్రదాత అయిన శనీశ్వరుడు వ్యక్తికి చేసే పనులకు తగిన ఫలితాలను ఇవ్వడమే కాదు.. మంచి పనులను చేసే వ్యక్తిపై తన ఆశీర్వాదాలను ఇస్తాడు. చెడు కర్మలు చేస్తే తగిన విధంగా శిక్షలను ఇస్తాడు. శనీశ్వరుడు సాధారణంగా చేతిలో కత్తి, విల్లుని ధరించి దర్శనమిస్తాడు. ఇవి శిక్షలకు, న్యాయాలను ఇచ్చే సామర్థ్యానికి సూచనగా భావిస్తారు. అయితే శనీశ్వరుడు కాకిపై స్వారీ చేస్తూ కనిపిస్తాడు. అయితే శనిదేవుడికి ఒకటి కాదు 9 వాహనాలు ఉన్నాయి. ప్రతి వాహనానికి ఒక విశిష్టత ఉంది. పురాణాల ప్రకారం శనీశ్వరుడి వాహనం అయిన కాకి ఆధ్యాత్మిక జీవుల్లో ఒకటి. ఇది ప్రమాదాన్ని సులభంగా పసిగట్టడమే కాకుండా.. తాను ఎక్కడ నివసించినా ఆ పరిసరాలు అందంగా ఉండేలా చూస్తుంది. ఆనందాన్ని ఇస్తుంది. శనీశ్వరుడి అనుగ్రహం వల్ల కాకులు ఎప్పుడూ అనారోగ్యం బారిన పడవని కూడా నమ్మకం.

## కాజులూరు బీజేపీ ఆధ్వర్యంలో ఉత్సాహంగా "పల్లెకు పోదాం"

**గ్రామాల్లో జోష్ పెంచిన బీజేపీ శ్రేణులు**

**కాజులూరు, ఫిబ్రవరి10(శ్రీచక్ర) :**



ప్రధానమంత్రి నరేద్ర మోడీ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "గావ్ చలో" కార్యక్రమం, కాజులూరులో మండల బిజేపి అద్యక్షు సలాది వీరబాబు ఆద్వర్యంలో బిజేపి శ్రేణులు జోస్ పెంచి ఉత్సాహంగా పలు గ్రామాల్లో నిర్వహిస్తు న్నారు. ఈమేరకు ఆంధ్ర ప్రదేశ్ లో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి అధ్యక్షులు యాళ్ల దొరబాబు ల పిలుపుమేరకు, "పల్లెకు పోదాం" కార్యక్రమం కాజులూరు మండలంలో జోరుగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో బాగంగా గతరెండు రోజుల నుండి మండల బిజేపి శ్రేణులు శీల ,మంజేరు ,శలపాక, తణుకువాడ , ఆర్యవటం ,జగన్నాథగిరి, తర్లంపూడి, టి మామిడాడ బంధనపూడి, మతకుమిల్లి, పెనుమళ్ళ, తనుమళ్ళ, అంద్రంగి, చేదువాడ, కాజులూరు, ఐయిత పూడి, తిప్పరాజుపాలెం , తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి వివరిస్తూ లబ్ధిదారులను కలిసి, బి.జె.పి ని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించి ఆదరించాలని ఇంటింటికి వెళ్ళి ప్రజలను కోరారు. దీంతో "ఆంధ్రలో ఒక్కసారి కేంద్రంలో మరొక్కసారి మోడీ సర్కార్". అంటూ ప్రతి ఒకరికి సవినయంగా తెలియజేస్తూ కార్యక్రమాన్ని వేగవంతంగా ముందుకు నడుపుతున్నారు .భారతీయ జనతా పార్టీ కాజులూరు మండల శాఖ , "పల్లెకి పోదాం"మండల కన్వీనర్ నిమ్మన రాజేష్, కోకన్వీనర్ పినిపే సతీష్ చంద్ర, మండల అధ్యక్షులు సలాది వీరబాబు ఆధ్వర్యంలో రట్టింపు ఉత్సాహంతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షురాలు తలాటం అమ్మాజీ ,బిజెపి జగన్నాదగిరి ఎంపీటీసీ బిజెపి జిల్లా సెక్రెటరీ కొప్పన లక్ష్మి,, మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి శ్రీనివాస్, పుణ్యమంతుల శివాజీ, గుంటముక్కల మహేంద్ర కుమార్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అలజింగి అర్జివేణి, ప్రధాన కార్యదర్శి అమలగంటి ప్రశాంతి, పెద్దిరెడ్డి వీరభద్రం, మండల ఉపాధ్యక్షులు నందులు వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో రోడ్డు భద్రతా మహోత్సవాలు

**రహదారి భద్రతపై పరిక్షలో విజేతలకు బహుమతులు ప్రదానం**

**రామచంద్రపురం, ఫిబ్రవరి10 (శ్రీచక్ర) :**



రోడ్డు భద్రతా మహోత్సవాల్లో బాగంగా రామ చంద్రపురంలో స్థానిక రత్నంపేట హైస్కూల్ నందు మోటార్ వెయికిల్ ఇనస్పేక్టర్ ఆర్ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన రోడ్డు భద్రతా అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లా డుతూ రహదారిపై వెళ్ళేటప్పుడు తీసంవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు రోట్టు మీద ప్రయాణం చేసే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించలని ,సీటు బెల్ట్ పెట్టు కోవాలని ట్రాఫిక్ రూల్స్ తప్పని సరిగా పాటించాలని విద్యార్థులతజ చెప్పి ఈవిషయం వార తల్లి దండ్రులకు సైతం అవగాహన కల్పించమని తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రమాధాలు ఎందునలన జరుగుతున్నాయో వాటిని మనం ఎరకంగా ప్రమాధాలు అరిపకట్టగలం అన్న అంశపై అనగావన కల్పించారు ఈ కార్యక్రమంలో పిల్లల్లో అవగహన కోసం రోడ్డు భద్రతా గురించి పరిక్ష పెట్టి, పరిక్షలో ఉత్తీర్ణులైన ముగ్గురు విద్యార్థులు కు రాజేంద్రప్రసాద్ చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## మీ భద్రత..మా బాధ్యత

- మారుమూల గ్రామాల ప్రజలకు ఉచిత బస్సు సౌకర్యం
- గిరిజనులకు పోలీస్ శాఖ తరపున ఒక ఆత్మీయ బహుమానం




**చింతూరు, ఫిబ్రవరి10(శ్రీచక్ర) :**

చింతూరు పోలీస్ శాఖ అధికారులు మారుమూల గిరిజన ప్రజలకు ఒక ఆత్మీయ బహుమానం అందించారు. ఆంధ్ర,చత్తీస్ ఘడ్ సరిహద్దున ఉన్న అల్లిగూడెం,నర్సింగ పేట,మల్లంపేట గ్రామస్తులకు ఉచిత బస్సు సౌకర్యం ను పోలీస్ శాఖ కల్పించడం జరిగింది. ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని రంపచోడవరం ఏ.ఎస్.పి (ఆపరేషన్) కె.వి మహేశ్వర్ రెడ్డి,చింతూరు ఏ ఎస్ పి రాహుల్ మీనా శనివారం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి,రాహుల్ మీనా మాట్లాడారు. ఆంధ్ర,ఛత్తీస్ ఘడ్ సరిహద్దున ఉన్న గ్రామ ప్రజలు బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు గురవుతున్నారని గుర్తించి ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గిరిజనుల భద్రత మా బాధ్యత అని అన్నారు. అల్లిగూడెం ఏఓపి చుట్టుపక్కల ఉన్న గిరిజనులకు ఈ ఉచిత బస్సు సౌకర్యాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు మల్లంపేట వరకు బస్సు సౌకర్యం ఉండేదని తదుపరి మావోయిస్టుల ప్రాబల్యంతో బస్సు సౌకర్యం ఎత్తివేయడం జరిగిందని అన్నారు. అప్పటి నుండి ఇప్పటివరకు ఈ మారుమూల ప్రాంత గిరిజనులు ఆటోలు, ఇతర వాహనాలు లో ప్రయాణించి ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. వారి బాధలను గుర్తించి ఈ ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ బస్సు సౌకర్యం వలన సుమారు పదివేల నుండి 15 వేల గిరిజనులు లబ్ధి పొందుతారని తెలిపారు. చింతూరు నుండి వయా ఏడుగురాళ్ల పల్లి మీదుగా అల్లిగూడెం వరకు ఈ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఉదయం,సాయంత్రం ఈ ఉచిత బస్సు ప్రయాణం ఉంటుందని తెలిపారు. అలాగే మారుమూల గ్రామాల్లోని గిరిజనులకు పోలీస్ శాఖ తమకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. గ్రామస్తులకు ఏమైనా సమస్యలు ఉంటే నిర్భయంగా పోలీస్ శాఖ అధికారులను కలిసి సమస్యలను చెబితే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు సీఐ ఎం.గజేంద్ర కుమార్,చింతూరు ఎస్సై డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## శనీశ్వరుడు వాహనం ఎలా అయింది?

హిందూ పురాణాల ప్రకారం సూర్యుడి భార్య సంధ్య . సూర్యుడి వేడిని తట్టుకోలేక తన నీడను సృష్టించి ఛాయ అనే పేరుతో సూర్యుడి సేవకు వినియోగించి తపస్సు చేయడానికి వెళ్ళింది. సంధ్య తన ఇద్దరు పిల్లలైన యమ, యమునా దేవిని ఛాయకు అప్పగించింది. సంధ్య తపస్సు ముగిసే సమయానికి ఛాయ .. సూర్యుడులకు శనీశ్వరుడు జన్మించాడు. ఈ విషయం సంధ్యకు తెలియగానే ఆమె చాలా కోపం వచ్చింది. సూర్య దేవుడుకి అసలు విషయం తెలిసి ఛాయను, శనీశ్వరుడిని విడిచిపెట్టాడు. సంధ్య , సూర్యుడుల ప్రవర్తనకు విచారంతో.. ఛాయ శనీశ్వరుడుతో కలిసి అడవికి వెళ్ళింది. ఛాయ.. శనీశ్వరుడు అడవిలో నివసిస్తున్నారని తెలుసుకున్న సూర్యుడు, వారిద్దరినీ చంపడానికి అడవికి నిప్పంటించాడు. ఆ తర్వాత ఛాయ నీడగా మారి మంటల నుండి తప్పించుకుంది. అయితే శనీశ్వరుడు మంటల్లో చిక్కుకున్నాడు. అంతేకాదు శనీశ్వరుడుతో కలిసి అడవుల్లో నివసిస్తున్న వారు మరణించారు. ఈ సమయంలో ఒక కాకి ఆ మంటల నుండి శనీశ్వరుడిని బయటకు తీసింది. అప్పటి నుంచి కాకి శనీశ్వరుడికి ఇష్టమైనదిగా మారింది. ఆ తర్వాత కాకిని తన వాహనంగా చేసుకున్నాడు. ఒకరోజు కాకి శనిదేవునితో కలిసి కాకిలోకం చేరుకుంది. కాకి తల్లి శనీశ్వరుడిని తన కొడుకు అని సంబోధించి ప్రేమ, ఆప్యాయతలను పంచింది. కాకి తన తల్లిని శనీశ్వరుడు కూడా తమ ఉంచుకుందామని కోరతాడు. దీంతో శనీశ్వరుడు తన ఉంచుకుని ప్రేమగా చూసుకుంటుంది. అనంతరం శనిదేవుడు కాకిని తన వాహనంగా చేసుకున్నాడు.

# చదువులోనే కాదు సేవ చేయడంలోనూ ముందుంటాం


**గూడూరు రూరల్, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**




సేవా భారత్ కార్యకర్తల ఆధ్వర్యంలో ప్రభుత్వ హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు పండ్లు అందజేత ఎక్కడ ఎలాంటి అవసరం ఉన్న సేవా భారత్ కార్యకర్తలను ముందుండడానికి సిద్ధం గూడూరు సేవా భారతి కార్యకర్తలు చదువులోనే కాదు సేవ చేయడంలోనూ ముందుంటామని తెలిపారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఉన్నటువంటి రోగులకు బ్రెడ్ పండ్లు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా భారతి సంస్థ ద్వారా మేము సమాజానికి సేవ చేయాలనే నిర్ణయించుకొని ఇటువంటి కార్యక్రమాలు చేయాలని మొదటిగా హాస్పిటల్లో అవసరమైన వారికి రొట్టెలు పండ్లు పంచామన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా సేవాభావం కలిగి ఉండాలని వారు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు వారానికి ఒకసారి చేస్తామని. గూడూరులో ఎటువంటి అవసరం ఉన్న మేము ముందుండి సహాయం చేయడానికి సిద్ధమని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ప్రతినిధులు మల్లికార్జున, రాఘవ, హర్ష,సంగీత్, పవన్, చంద్రబాబు, సోహెల్,చంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల స్వయంగా చేయడం గమనార్హం.

## గూడూరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేయాలని దరఖాస్తు చేసుకున్న దర్శి.నాగహభూషణం

**గూడూరు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**



గూడూరు నియోజకవర్గం గూడూరు మండలంలోని నెర్నూరు గ్రామానికి చెందిన దర్శి.నాగభూషణం గత దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ గూడూరు మండల పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ ఎన్నికలు నిర్వహించినా కాంగ్రెస్ పార్టీ ఆదేశాలను తూచా,తప్పకుండా పాటిస్తూ అభ్యర్థులను పోటీలో నిలబెట్టి మండలంలో తన సత్తా సాటుకుంటూ వస్తున్నా నన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మిన యువ నాయకులు,నియోజకవర్గంలోని అన్నీ గ్రామాలలో పట్టున్న నాయకునిగా గుర్తింపు ఉన్న నాగభూషణం శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు కె.వి.పి.రామచంద్రరావును కలసి గూడూరు యం.ఎల్.ఏ.అభ్యర్థిగా ఎంపిక చేసి ప్రకటించాలని కోరానని ఆయన శనివారం నాడు గూడూరులో ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

## రాజకీయ కక్ష సాదింపు హేయమైనది టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శీలం కిరణ్ కుమార్



**గూడూరు రూరల్, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

రాజకీయ కక్ష సాదింపు లో బాగంగానే మా నాయకులు నారాయణ పై దాడిచేయడం హేయమైన చర్య అని మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు.. పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశం నిర్వహించిన పట్టణ నాయకులు మీడియాతో మాట్లాడుతూ నారాయణ సంస్థల మాజీ అధినేత నారాయణ క్యాంప్ ఆఫీస్ మరియు ఇంటి పై డ్రగ్స్ కంట్రోల్ డైరెక్టర్, రెవెన్యు మరియు పోలిస్ సిబ్బంది సుమారు 70 మంది వెళ్లి దాడి చేయడం దారుణం. రాష్ట్రంలో లక్షల మందికి వారి సంస్థల ద్వారా విద్యనందిస్తూ జీవితంలో వారు ఉన్నత శిఖరాలు అందుకునే లా చేస్తున్నారు నెల్లూరు సిటీ నుండి పోటిచెస్తున్న సందర్భంగా ఇలా మా నాయకుని పై దాడులు చేయిస్తున్నారు. రాబోయే ఎన్నికలలో నెల్లూరు సిటీ అభ్యర్థి అయిన నారాయణ అన్ని కార్యక్రమాలలో ముందుంటూ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్తూ రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారని ఇలా దాడులు చేయిస్తుంది ఈ ప్రభుత్వం ఇటువంటి దాడులు మీరు ఎన్ని చేయించిన మా నాయకులు కార్యకర్తలు భయపడేది లేదు అని అన్నారు రాబోయే రోజులలో ఈ ప్రభుత్వానికి చమర గీతం పాడి చంద్రన్న పాలనకు ప్రజలు స్వాగతం పలకడానికి సిద్దంగా ప్రజలు ఉన్నారని అన్నారు. మా నాయకులు నారాయణ పై రాజకీయ కక్ష సాదింపులో ఇలా దాడులు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా కండిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ గూడూరు రూరల్ మండల పార్టీ అద్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య,దువ్వూరు రవీంద్ర రెడ్డి,నియోజకవర్గ మైనారిటీ అద్యక్షులు అబ్దుల్ రహీం, మాజి కౌన్సిలర్ వాటంబేటి శివ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల నరసింహులు,పట్టణ మైనారిటీ అద్యక్షులు అలీ హుస్సేన్, యువత ప్రనీత్ యాదవ్,వేముల సునీల్,గుండాల సందీప్,పురిని దయాకర్తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జిగా పరిమళ వెంకటేశ్వరరావు



**గూడూరు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**

గూడూరు మున్సిపల్ వార్డు రెండు మూడు నాలుగు వార్డులలో కాంగ్రెస్ కార్యకర్తలతో విస్తృతంగా కాంగ్రెస్ గెలుపు కోసం ప్రచారం చేయడం జరిగింది నేను గూడూరు టౌన్ నందు మోటార్ సైకిల్ పై తిరుగుతూ అన్ని విషయములను అన్ని సమస్యలను నాకు బాగా తెలుసును నేను పేదవాడిని నాకు కార్లు లేవు నేను మోటర్ సైకిల్ పైనే టౌన్ మొత్తము తిరుగుతుంటాను గూడూరు టౌన్ లోని పేదవారి సమస్యలన్నీ నాకు బాగా తెలుసును గూడూరు టౌన్ నందు ముఖ్యముగా 20 సంవత్సరములుగా నీటి సమస్యతో ప్రజలు అల్లాడుతున్నారు వీధులన్నీ గుంటలమేమై వాటిని ప్రశ్నించే నాయకుడే లేకుండా పోయినారు ఎలక్షన్ నందు మాత్రం ప్రతి నాయకుడు వచ్చి వారి పబ్బం కడుపుకుంటున్నారే గాని ప్రజలకు ఏం అవసరమో ఇంతవరకు చూడడం లేదు కావున నాకు ఒక్కసారి కాంగ్రెస్ పార్టీ ఆదరించిన యెడల నేను ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ నిత్యం ఈ సమస్యలు తెలుసుకొని అధికారం ద్వారా తక్షణం ఈ సమస్యలు పరిష్కరించగలవాడను అందువలన మీరు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ గుర్తు హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సహాయం చేయమని ప్రార్థించుచున్నాము ఆంధ్రప్రదేశ్లో పిసిసి అధ్యక్షురాలుగా షర్మిలా రెడ్డి కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వాన్ని మనము బలపరిచిన దొంగ బిజెపి తెలుగుదేశము వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జనసేన పార్టీ అందరూ పోయి దేశాన్ని దోచుకొని అమ్ముకుంటున్న రవీంద్ర మోడీ కాల కాడ బానిసలై భారతదేశాన్ని తాకట్టు పెడుతున్నారు ఇంతవరకు రాజ్ రాజధాని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ని అధోగతి చేసినాడు అందువలన కాంగ్రెస్ పార్టీని గెలిపించిన కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ పేదల సమస్యలన్నీ ఇందిరాగాంధీ మొదలుకొని దేశ భవిష్యత్తు కొరకు వారి ప్రాణాలు త్యాగం చేసిన భారత ప్రధానులు ఉన్న కాంగ్రెస్ పార్టీని గెలిపించమని గూడూరు ప్రజలను వేడుకొనుచున్నాను జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ షర్మిల నాయకత్వం వర్ధిల్లాలి.

## బడ్జెట్‌లో మైనారిటీలకు పెద్దపీట

**గూడూరు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :**



బడ్జెట్ లో మైనారిటీలకు పెద్దఎత్తున నిధులు కేటాయింపులు చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపిన వైసీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి: మొహమ్మద్ మగ్దూమ్ గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ లో ఈ సంవత్సరం కూడ మైనారిటీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయింపులు చేయడం పట్ల మగ్దూమ్ హర్షం వ్యక్తం చేశారు మైనారిటీలపై తనకున్న పెద్ద మనసుకి జగనన్న కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ లో మైనారిటీల సంక్షేమానికి బడ్జెట్ లో మైనారిటీలకు పెద్దఎత్తున నిధులు కేటాయింపులు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కూడ మైనారిటీలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయింపులు చేయడం పట్ల ముస్లిం మైనారిటీలు సంతోషాన్ని వ్యక్తం చేశారు . చంద్రబాబునాయుడు మైనారిటీల సంక్షేమానికి కేవలం 1100 కోట్లు మాత్రమే కేటాయించి చిన్న చూపు చూస్తే,నేడు వైఎస్ జగన్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ 2242.36 కోట్లు కేటాయించడం హర్షణీయం అని ఇది మైనారిటీల సంక్షేమంపై ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందని దీనిపై రాష్ట్రంలోని మైనారిటీలందరూ వైఎస్ జగన్మోహనరెడ్డి వెంట ఉన్నారు వుంటారు అనడానికి ఆనందంగా ఉందని అన్నారు.రాబోయే ఎన్నికల్లో మైనారిటీలందరూ వైఎస్ జగన్ కు అండగా ఉండి ఆశీర్వదించాలని ఈసందర్భంగా మగ్ధుమ్ కోరారు.

## సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతజరిగేలా పోలీసులు అన్ని చర్యలు తీసుకోవాలి

- శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల కు ప్రజా సహకారం చాలా ముఖ్యం
- జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల
- ఆకివీడు సర్కిల్‌లోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల







**భీమవరం, ఫిబ్రవరి10 (శ్రీచక్ర) :**

సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ముగిసేలా కృషి చేయాలి, అందుకు తగిన కార్యచరణ ప్రారంభించాలని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశించారు. శనివారం సాయంకాలం ఆకివీడు సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను ఎస్పీ అజిత పరిశీలించారు. ఆకివీడు సర్కిల్ లోని ఆకివీడు కాళ్ళ ఉండి పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ముందుగా ఆకివీడు పోలీస్ స్టేషన్ను సందర్శించి, సర్కిల్ పరిధిలోని సిఐ, ఎస్ఐలతో సమావేశం నిర్వహించి అయా పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులను గూర్చి అడిగి తెలుసుకొని, రికార్డులన్నీ పరిశీలించారు. పోలీస్టేషన్లలో విచారణలో ఉన్న కేసు యొక్క పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి క్షుణ్ణంగా విశదీకరించారు. అలాగే సర్కిల్ పరిధిలో గల పోలీస్ స్టేషన్ల వివరాలు, విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది గూర్చి, పోలీస్ స్టేషన్ల పరిధిలో గల గ్రామాల సంఖ్య, జనాభా వివరాలు, సమస్యాత్మక ప్రదేశాలకు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉండి, కాళ్ళ ,పోలీస్ స్టేషన్లను సందర్శించి,పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులన్నింటినీ పరిశీలించారు.పోలీస్ స్టేషన్ యొక్క పరిసరాలను గమనించి ,ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు .అంతేకాక సిబ్బంది యొక్క సంక్షేమానికి ఎల్లవేళల కృషి చేయాలని,మీ స్టేషన్ పరిధిలో ఏదైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరా మానిటరింగ్ సిస్టం ను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా రానున్న సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడేలా చర్యలు తీసుకోవాలని, దానికి తగిన విధంగా సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకావాలని అన్నారు.సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ఎస్పీ వెంట భీమవరం డిఎస్పి వి. నారాయణ స్వామి రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిలక్, ఆకివీడు సిఐ కె. సత్యనారాయణ ఆకివీడు, ఉండి, కాళ్ళ, పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెకు పోదాం కార్యక్రమంతో ఇంటింటికి బిజెపి

- ఆంధ్ర రాష్ట్రంలో బిజెపికి ఒక్కసారి అవకాశం ఇవ్వండి కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీ కి అవకాశం కల్పించండి
- బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్

**గూడూరు, ఫిబ్రవరి10 (శ్రీచక్ర) :**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీ పురందేశ్వరి ఆదేశాల మేరకు, భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం మిట్ట వంశీ , తిరుపతి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు రూరల్ మండలంలోని వేముల పాలెం గ్రామంలో పల్లెకు పోదాం ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఒకసారి కేంద్రంలో మరొకసారి బిజెపికి అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు, భారత ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది, రాష్ట్రంలో ప్రస్తుతం బూటక ప్రభుత్వ నడుస్తుందని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఈసారి బిజెపికి అవకాశం ఇస్తే ఖచ్చితంగా ప్రజలకు మేలు చేసి ప్రజలకు అండగా ఉంటుందని ఆయన అన్నారు అందుకోసం ఆంధ్ర రాష్ట్రంలో ఒకసారి అవకాశం ఇచ్చి బిజెపిని గెలిపించవలసిందిగా ఆయన గ్రామ ప్రజలను కోరి ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేవైఎంగూడూరు పట్టణ అధ్యక్షులు శివ శంకర్, బీజేవైఎం నాయకులు కిరణ్ ,మహేష్, చైతన్య మరియు బిజెపి నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జగన్ బిజెపికి దూరం కాకూడదనే డిల్లీ పర్యటనకు వెళ్లారు

● మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :

టిడిపి జనసేన తో బిజెపి కలవకూడదనే సీఎం జగన్ డిల్లీ పర్యటనకు వెళ్లారని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ కేవలం బిజెపి టిడిపి జనసేన తో పొత్తు లో కలవకూడదనే డిల్లీ వెళ్లారని, గతంలో ఆయన కేసుల మాఫీ కోసం వెళ్లేవారని, గత నాలుగు సంవత్సరముల 19 నెలల కాలంలో ఏనాడూ కూడా ప్రత్యేక హెూదా, పోలవరం, విశాఖ రైల్వే జోన్, తెలంగాణ నుండి రావాల్సిన బకాయిల గురించి, భోగాపురం పోర్ట్, కడప బెంగళూరు రైల్వే లైన్ తదితర అంశాలపై మాట్లాడలేదని, కేవలం ఆయన కేసుల మాఫీ కోసం, విచారణకు హాజరు మినహాయింపు కోసమే వెళ్లేవారని వివరించారు. ఇప్పుడు కేవలం ఎన్నికల నేపథ్యంలో ఇలా ప్రచారం చేసుకోవడం తగదన్నారు. జగన్ ఎన్ని జిమ్మిక్కులు చేసిన గెలిచే స్థితి లేనందున ఆయనతో బిజెపి కలవదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ లో రానున్నది తెలుగుదేశం, జనసేన ప్రభుత్వమేనని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వెంకట కొండయ్య, వద్ది బాలుడు, ఎర్రన్న, అమీర్ బాషా, శివాలయం మాజీ ఛైర్మన్ పల్లా శంకరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 40 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

● ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :

మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా శనివారం 24 వ వార్డు మౌలానా ఆజాద్ వీధి 2 లో దాదాపు 40 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు మరియు డ్రైనేజీ కాల్వకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, 24వ వార్డు కౌన్సిలర్ కమాల్ భాష, పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# చల్లా సేవా నిరతి ప్రశంసనీయం

● వెటర్నరీ డాక్టర్ భాస్కర్



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 10 (శ్రీచక్ర) :

సేవా కార్యక్రమాలకు నిదర్శనం చల్లా రాజగోపాల్ యాదవ్ అని ప్రముఖ వెటర్నరీ డాక్టర్ భాస్కర్ కొనియాడారు. రాష్ట్ర బీసీ నాయకులు ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్ షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం సందర్భంగా స్థానిక మైదుకూరు రోడ్ లోని అన్వర్ హాల్ వద్ద దాదాపు 800 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వెటర్నరీ డాక్టర్ భాస్కర్ విచ్చేసి ఈ సందర్భంగా ఆయన చల్లా రాజగోపాల్ యాదవ్ గురించి మాట్లాడుతూ చల్లా రాజగోపాల్ యాదవ్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. పేదల ఆకలి తీస్తున్న చల్లా రాజగోపాల్ యాదవ్ మాధవసేవే మానవ సేవ అన్న సంకల్పంతో ప్రజల్లో గుర్తింపు రాణిస్తున్నారని వివరించారు. రాజగోపాల్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, చింతల రాఘవేంద్ర యాదవ్, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, సోమాపురం చక్రవర్తి, నేలటూరు దస్తగిరి, ఈశ్వర్ రెడ్డి, ఏసు నాథ్ రెడ్డి, ట్రైలర్ ప్రసాద్, రవి, హరీష్, గంగాధర్ యాదవ్, రామయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఛాన్స్ ఇస్తే ప్రజలకు వెన్నంటి ఉంటాడు..

# ఆయనే విజయకుమార్













● సత్య వేదు నియోజక వర్గ ప్రజా నాడి

సత్యవేడు, ఫిబ్రవరి10 (శ్రీచక్ర) :

ప్రజా సేవ చేయాలనే సదుద్దేశంతో ప్రజా ప్రతినిధిగా ప్రజల మనిషిగా సాటివారికి సాయం చేస్తూ వారి మన్నలను పొందుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఒక్క ఛాన్స్ ఇస్తే ప్రజలకు వెన్నంటి ఉంటాడని ప్రజల కోరుకుంటున్న కోరిక జిల్లాలోని సత్యవేడు లో ఉన్న స్థానికుడు సి. విజయ్ కుమార్ రెండు పదుల వయస్సులో ప్రజల పడుతున్న కష్టాలు తెలుసుకున్నాడు వీలైనంత వరకు సహాయం చేస్తున్నాడు. ప్రాణం విలువ ఎంత విలువైందో తెలుసుకున్నాడు.. ప్రాణాపాయం లో ఉన్నవారికి సొంత నిధులతో ఎంత దూరం అయినా రక్త దానం ఇచ్చేందుకు ఒక టీం ఏర్పాటు చేసాడు. ఎవరు లేరు కాపాడండి అని వినపడితే చాలు క్షణంలో రక్తం ఇచ్చే యువతను రెడీ చేసాడు.విద్య విలువ తెలుసుకున్నాడు పేదరికం కారణం గా విద్యను ఆపకూడదు అని అనుకున్నాడు.నియోజకవర్గం పరిధిలో ప్రతి విద్యార్థికి కావాల్సిన విద్యాశామాగ్రిని అందించాడు. కరోనా కష్టకాలంలో ఎవరు బయట రాలేని పరిస్థితిలో... అధిక ధరలు... కొనలేని వీలుకా ని సమయం లో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి నిత్యావసర సరుకులు అందచేశాడు. గర్భం దాల్చిన ప్రతి తల్లికి మాతృదేవోభవ అని పౌష్టిక ఆహారం అందించాడు. వేల రూపాయిలు పెట్టి వివిధ రకాల ఆపరేషన్ లు చేసుకోలేని నిరుపేదలకు అన్ని తనై క్యాంపు లు పెట్టి,ఉచిత బస్సు లు ఏర్పాటు చేసి సర్జరీ లు చేయిపించి సురక్షతంగా ఇంటికి చేర్చాడు. అవినీతి జరుగుతుంది అని తెలిస్తే అడ్డుకుంటాడు.. గ్రామ అభివృద్ధి కి కృషిచేస్తున్నాడు. విద్యతో పాటు క్రీడాల్లో కూడా రాణించాలనే ఉద్దేశ్యం తో యువతకు క్రీడాసామాగ్రిలు అందిస్తున్నాడు. ఆర్థికం గా ఇబ్బంది పడుతు... ప్రవేటు హాస్పిటల్ కి వెళ్లి చూపించుకోలేని వారికి ఆర్థిక సహాయం చేస్తున్నాడు. ఇవి సరిపోదా ఎమ్మెల్యే కావడానికి అని పలువురు వారి భావాలను వ్యక్త పరుస్తున్నారు.. పైగా మండల స్థాయి నాయకులు కు కోరుకున్నట్టు స్థానికంగా ఉన్న వ్యక్తి, అందరికి అందుబాటులో ఉన్న వ్యక్తి డాక్టర్ సి. విజయ్ కుమార్ అని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి ఎంపీ గురుమూర్తి పెద్ద మనస్సుతో డాక్టర్ సి. విజయ్ కుమార్ ని ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆశీర్వాదించాలని నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారు.

# దేవర చిత్రంలో శృతి మరాటే



టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న తాజా చిత్రం 'దేవర'. కొరటాల శివ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ 'దేవర'తో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతుంది. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ నుంచి అదిరిపోయే గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. కాగా దేవర పార్టు 1 ముందుగా నిర్ణయించిన ప్రకారం ఏప్రిల్ 5న విడుదల కావడం లేదన్న విషయం తెలిసిందే. సైఫ్ అలీఖాన్‌కు గాయం కావడంతో ఈ మూవీ షూటింగ్‌ను కొద్దిరోజులు నిలిపివేశారు. రీసెంట్‌గా ఈ సినిమా షూటింగ్ మళ్లీ మొదలయినట్లు సమాచారం. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే జాన్వీ కాకుండా మరో కొత్త కథనాయిక ఈ సినిమా నటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంతో మరాఠీ హీరోయిన్ శ్రుతి మరాటే టాలీవుడ్‌కు పరిచయం కాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై చిత్రయూనిట్ స్పందించాల్సి ఉంది. ఇక మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఈ మూవీని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొసరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

## సితార పేరుతో నకిలీ

# ఇన్‌స్టా

### పోలీసలకు ఫిర్యాదు చేసిన మహేశ్ కుటుంబం

సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కుమార్తె సితార పేరుతో కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారు. సితార ఘట్టమనేని పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో నకిలీ ఖాతాలు తెరిచి ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్ లింకులు పలువురికి పంపుతున్నట్లు జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ గుర్తించింది. ఇటువంటి వాటిని నమ్మొద్దని ఆ సంస్థ సోషల్ మీడియా వేదికగా పేర్కొంది. దీనికి సంబంధించి మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెలబ్రిటీల పేరుతో ఇలాంటి లింకులు వస్తే అప్రమత్తంగా ఉండాలని జీఎంబీ సంస్థ సూచించింది. సితార గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా కనిపించే ఆమె సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా ఉంటుంది. అప్పుడప్పుడు తన తండ్రి పాటలకు స్టెప్పులేస్తూ సందడి చేస్తుంటుంది. తాజాగా గుంటూరు కారం చిత్రం నుంచి దమ్ మసాలా సాంగ్‌తో అలరించింది.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**